**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 262 | బుధవారం, ఏప్రిల్ 23, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


# నిస్సహాయులను కాల్చేశారు!

## భార్యాపిల్లల ముందే పొట్టన పెట్టుకున్నారు

- పాల్గొన్నది ఐదుగురు ముష్కరులు!
- దేశవ్యాప్తంగా పెల్లుబుకుతున్న ఆగ్రహావేశాలు
- పోయి మోదీకి చెప్పుకొమ్మన్నారు
- అందుకే నన్ను ప్రాణాలతో వదిలేస్తున్నామన్నారు
- నా భర్తను కళ్లముందే దారుణంగా కాల్చేశారు
- కర్నాటకకు చెందిన పల్లవి ఆవేదన







పహల్గాం: బైసారన్. పహల్గాంకు దాదాపు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉండే రిసార్ట్ పట్టణం. సుదూరాల దాకా పరుచుకున్న అందమైన మైదానాలు, పైన్ అడవులు, మంచు కొండలతో పర్యాటకులకు స్వర్గధామంగా అలరారుతుంటుంది. దశాబ్దాలుగా సినిమా షూటింగులకు, ట్రెక్కర్లకు ఇది ఫేవరెట్ స్పాట్. ఇక్కడికి చేరుకోవాలంటే కాలినడక లేదా గుర్రాలే శరణ్యం. వేసవి కావడంతో కొద్ది రోజులుగా పర్యాటకులు భారీగా తరలివస్తున్నారు. దాంతో ఉగ్రవాదులు అదను చూసి పంజా విసిరారు. మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. భారీ ఆయుధాలతో సమీప అడవుల్లోంచి వచ్చిపడ్డారు. రకరకాల రైడ్‌లను, స్థానిక రుచులను ఆస్వాదిస్తూ, ఫొటోలు తీసుకుంటూ సరదాగా గడుపుతున్న పర్యాటకులపై కాల్పులకు తెగబడ్డట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఊహించని దాడితో హాహాకారాలు చెలరేగాయి. పర్యాటకులంతా ప్రాణభయంతో తలో దిక్కు పరుగులు తీశారు. చుట్టూ మైదాన ప్రాంతం కావడంతో కనీసం దాక్కునే వీలు కూడా లేకుండా పోయింది. ఆ క్రమంలో రెండు పర్యాటకుల బస్సులను కూడా ఉగ్రవాదులు అడ్డుకున్నట్టు సాక్షులు తెలిపారు. వారిని ఒక్కొక్కరిగా పేర్లడుగుతూ బస్సుల్లోంచి కిందకు దించారు. హిందువులను మాత్రమే టార్గెట్ చేశారు. పేరు తప్పు చెప్పారని అనుమానం వస్తే ప్యాంట్లు విప్పించి

(మిగతా 2వ పేజీలో)



## ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌పై సస్పెన్షన్ వేటు వేసిన జగన్

**తరచుగా వివాదాల్లో దువ్వాడ శ్రీనివాస్**

**క్రమశిక్షణ కమిటీ సిఫారసుల మేరకు జగన్ నిర్ణయం**

**సస్పెండ్ చేస్తున్నట్టు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన**


ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పై వైసీపీ అధినేత జగన్ కఠిన నిర్ణయం తీసుకున్నారు. దువ్వాడ శ్రీనివాస్ ను వైసీపీ నుంచి సస్పెండ్ చేశారు. ఈ మేరకు వైసీపీ పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించినట్టు ఫిర్యాదులు వచ్చాయని, పార్టీ క్రమశిక్షణ కమిటీ సిఫారసుల మేరకు వైసీపీ అధ్యక్షుడు జగన్ ఆదేశాల ప్రకారం ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దువ్వాడ శ్రీనివాస్ గతేడాది నుంచి వార్తల్లో ఉంటున్నారు. దివ్వెల మాధురితో సాన్నిహిత్యం, పవన్ కల్యాణ్ పై వ్యాఖ్యలు, ఇటీవల విద్యుత్ శాఖ ఏఈకి ఫోన్ చేసి బెదిరించడం వంటి అంశాలతో ఆయన వివాదాల్లో చిక్కుకున్నారు. మరో వైపు, అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను నియమిస్తూ జగన్ నిర్ణయం తీసుకున్నారు. విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా కేకే రాజును నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది.

## సమష్టితత్వంతో ఏదైనా సాధ్యమని హిరోషిమా చాటింది

- హిరోషిమా అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఆ నగరం మాదిరే పోరాటానికి చిహ్నం తెలంగాణ అని వెల్లడి
- అక్కడి పీస్ మెమోరియల్ పార్క్ వద్ద నివాళి
- ముగిసిన సీఎం బృందం జపాన్ పర్యటన.. నేడు హైదరాబాద్‌కు రాక

హైదరాబాద్: 'ప్రజలు సమష్టిగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి చూపించిన నగరం హిరోషిమా. హిరోషిమా మాదిరిగానే ప్రజల ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రం తెలంగాణ. హిరోషిమా నగరానికి రావడం ఎంతో ఆనందంగా ఉంది'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హిరోషిమా అసెంబ్లీలో మాట్లాడుతూ పేర్కొన్నారు. జపాన్ పర్యటనలో చివరి రోజైన మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో కూడిన తెలంగాణ రైజింగ్ బృందం బిజీబిజీగా గడిపింది. రెండో ప్రపంచ యుద్ధంలో భాగంగా 1945 ఆగస్టు 6న అమెరికా జరిపిన అణు బాంబు దాడిలో నామరూపాల్లేకుండా ధ్వంసమైన హిరోషిమా నగరంలో సీఎం రేవంత్ బృందం పర్యటించింది. వివిధ ప్రాంతాలను సందర్శించడంతోపాటు

(మిగతా 2వ పేజీలో)





## ఢిల్లీలో బిజీబిజీగా చంద్రబాబు..

### కేంద్ర జలశక్తి మంత్రితో భేటీ

- పోలవరం నిధులు, బనకచర్ల అనుమతులపై చర్చ
- ఏపీ ప్రాజెక్టులకు కేంద్ర సాయం కోరిన చంద్రబాబు
- జలశక్తి మంత్రికి పోలవరం, బనకచర్లపై సీఎం వినతి

విదేశీ పర్యటనను ముగించుకున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో కాసేపటి క్రితం సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక నీటిపారుదల ప్రాజెక్టులకు కేంద్ర సహకారం అందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు వెంట కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, అప్పలనాయుడు, హరీష్ బాలయోగి, సానా సతీష్ తదితరులు ఉన్నారు. సమావేశంలో ప్రధానంగా

(మిగతా 2వ పేజీలో)

# నిస్సహాయులను కాల్చేశారు!

నిర్ధారించుకున్నారు. తర్వాత పాయింట్ బ్లాంక్‌లో కాల్చేశారు. దాంతో 26 మంది పర్యాటకులు నిస్సహాయంగా నేలకొరిగారు. 20 మందికి పైగా గాయపడ్డారు. ఎటు చూసినా శవాలు, తూటా గాయాలకు కుప్పకూలి లేవలేక అల్లాడుతున్న వాళ్లతో పరిస్థితి భీతావహంగా మారింది.

### ఉగ్రమూకల కోసం గాలిస్తున్న ఆర్మీ జవాన్లు

మృతదేహాల వద్ద మహిళలు గుండెలవిసేలా రోదిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. “తూటా నా భర్త తలలోంచి దూసుకెళ్లింది. నా కళ్లముందే కన్నుమూశాడు” అంటూ ఓ మహిళ హృదయవిదారకంగా విలపించింది. తన పక్కనున్న ఏడుగురు తీవ్రంగా గాయపడ్డట్టు తెలిపింది. ముష్కరులు జమ్మూలోని కిష్త్వార్ గుండా పాక్ నుంచి చొరబడి కొకెర్‌నాగ్ మీదుగా వచ్చిపడ్డట్టు భావిస్తున్నారు.

బొమ్మనహళ్లి: భార్య, కుమారునితో కలిసి అప్పటిదాకా ప్రకృతిని ఆస్వాదించాడు. ఫొటోలు, వీడియోలు తీసుకుంటూ సరదాగా గడిపాడు. కాసేపటికే వాళ్ల కళ్లముందే ఉగ్ర కాల్పులకు బలయ్యాడు. కర్నాటకలోని శివమొగ్గకు చెందిన మంజునాథ్‌రావ్ అనే 47 ఏళ్ల రియల్టర్ విషాదాంతమిది. విహారయాత్ర కోసం భార్య పల్లవి, కుమారునితో కలిసి 19వ తేదీన ఆయన కశ్మీర్ వెళ్లారు. బైసారన్‌లో ఉండగా కాల్పులు చోటుచేసుకున్నాయి. మంజునాథ్ తూటాలకు బలవగా భార్య, కుమారుడు అభిజేయ సురక్షితంగా బయటపడ్డారు. ఉగ్రవాదులు తమను కావాలనే వదిలేశారని పల్లవి చెప్పారు. “ఆ సమయంలో 500 మంది దాకా పర్యాటకులం ఉన్నాం. అప్పుడే గుర్రం దిగాం. నా కొడుకు తినేందుకు ఏమైనా దొరుకుతుందా అని నా భర్త దగ్గర్లోని హోటల్లో విచారిస్తున్నారు. అబ్బాయితో పాటు నేనక్కడికి వెళ్తుండగానే కాల్పుల శబ్దం వచ్చింది. ఆర్మీ జవాన్లు కాల్పులు జరుపుతున్నారనుకున్నాం. కానీ జనం పరుగులు చూసి నేను కూడా పరిగెత్తాను. అప్పటికే నా భర్త రక్తపు మడుగులో పడి ఉన్నాడు. ముగ్గురు ఉగ్రవాదులు బిస్మిల్లా, బిస్మిల్లా అంటున్నారు. వాళ్లు హిందువులను మాత్రమే లక్ష్యం చేసుకున్నారు. మగవారిని తీవ్రంగా కొడుతున్నారు. “నా భర్తను ఎందుకింత దారుణంగా హత్య చేశారు, నన్నూ చంపెయ్యండి అన్నాను. ‘మా అమ్మను, నన్ను కూడా చంపండిరా’ అని నా కొడుకు కూడా గట్టిగా అరిచాడు. అయినా వాళ్ల గుండెలు కరగలేదు. ‘మిమ్మల్ని చంపేది లేదు. ఇక్కడ జరిగింది పోయి మీ మోదీకి చెప్పుకొ’మ్మన్నారు. కశ్మీర్ చూడాలనేది నా భర్త కల. మా కర్మ కొద్దీ ఇక్కడికొచ్చాం” అంటూ ఆమె గుండెలవిసేలా రోదించిన తీరు స్థానికులను కంటతడి పెట్టించింది.

### మగవారే లక్ష్యంగా అంతులేని ఉన్మాదం

నరమేధంలోనూ ఉగ్రవాదులు అంతులేని ఉన్మాదం ప్రదర్శించారు. మగవారిని మాత్రమే లక్ష్యంగా ఎంచుకున్నారు. భార్యాపిల్లల కళ్లముందే వారిని కర్కశంగా కాల్చి చంపి వికృతానందం పొందారు. కాల్పులకు తెగబడింది ఐదుగురు ఉగ్రవాదులని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. “తమకు సమీపంగా ఉన్న 40 మంది పర్యాటకులను చుట్టుముట్టారు. కేవలం హిందువులను మాత్రమే లక్ష్యం చేసుకున్నారు. ఒక్కో పర్యాటకున్నీ పేరడిగి మరీ కాల్చారు” అని ఒక మహిళ చెప్పుకొచ్చింది.

### కంటతడి పెట్టిస్తున్న సరదా వీడియో

ఘటనకు కాస్త ముందు పల్లవి దంపతులు తీసుకున్న సరదా వీడియో వైరల్‌గా మారి అందరినీ కంటతడి పెట్టిస్తోంది. ప్రకృతి సోయగాలను ఎంతగానో ఆస్వాదిస్తున్నామని, ముందు రోజే షికారా (బోట్) రైడింగ్ అద్భుతంగా సాగిందని మంజునాథ్ ఉత్సాహంగా చెబుతూ కన్పిస్తున్నాడు. భర్త మృతదేహాన్ని త్వరగా తరలించాలని అధికారులను పల్లవి వేడుకున్నారు.



వాహనాలు వచ్చే వీల్లేనందున హెలికాప్టర్లో తరలించాలని కోరారు.

### మృతుల్లో హైదరాబాద్ ఐబీ కార్యాలయ ఉద్యోగి

ఇంటెలిజెన్స్ బ్యూరో హైదరాబాద్ కార్యాలయంలో సెక్షన్ ఆఫీసర్ (ఎస్ఓ)గా పని చేస్తున్న మనీశ్ రంజన్ కశ్మీర్ ఉగ్ర దాడిలో మరణించారు. బిహార్‌కు చెందిన ఆయన 2022లో హైదరాబాద్ బదిలీ అయ్యారు. లీవ్ ట్రావెల్ కన్సెషన్ కింద మూడు రోజుల క్రితం భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి కశ్మీర్ వెళ్లారు. ఉగ్రవాదులు అడ్డుకున్న టూరిస్టు బస్సుల్లో ఒక దాంట్లో మనీశ్ కుటుంబం ఉంది. ఆయనను కుటుంబం నుంచి వేరు చేశారు. పేరు చెప్పగానే నేరుగా తలకు గురిపెట్టి పాయింట్ బ్లాంక్‌లో కాల్చారు. తల భాగం ఛిద్రమై భార్యాపిల్లల ఎదుటే కన్నుమూయడంతో వాళ్లు తీవ్ర షాక్‌కు లోనయ్యారు. మనీశ్ మృతి పట్ల హైదరాబాద్ ఐబీ కార్యాలయ అధికారులు సంతాపం వ్యక్తం చేశారు.

### గుర్రాలపైనే ఆస్పత్రికి

ఘటనా స్థలి హృదయ విదారక దృశ్యాలకు వేదికగా మారింది. ఎటు చూసినా రక్తం మరకలు, మృతదేహాలు, క్షతగాత్రులే. ఆదుకోవాలంటూ మిన్నంటిన రోదనలే. గాయపడ్డ వారిని కాపాడేందుకు స్థానికులు తక్షణం స్పందించారు. పర్యాటకులు అక్కడికి చేరుకోవడానికి ఉపయోగించిన పోనీల (పొట్టి గుర్రాల) మీదే క్షతగాత్రులను హుటాహుటిన ఆస్పత్రులకు తరలించారు. కాసేపటికే స్థానిక అధికార యంత్రాంగం రంగంలోకి దిగింది. అంబులెన్సులు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో బాధితులను హెలికాప్టర్లలో తరలించారు. మిగతావారిని కట్టుదిట్టమైన భద్రత నడుమ పహల్గాం క్లబ్‌కు చేర్చారు.

### పిరికిపంద చర్య: రాష్ట్రపతి ముర్ము

తీవ్రంగా ఖండించిన వైఎస్ జగన్

ఉగ్ర దాడిపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీన్ని క్షమార్హం కాని పిరికిపంద చర్యగా ముర్ము అభివర్ణించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్‌మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తదితరులు దాడిని ఖండించారు. పర్యాటకుల మృతిపై వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. “ఈ ఘటన షాక్‌కు గురి చేసింది. క్షత్రగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకొంటున్నా” అంటూ ట్వీట్ చేశారు.

### అప్పుడూ క్లింటన్ పర్యటిస్తుండగానే...

జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులు పర్యాటకులను లక్ష్యం చేసుకోవడం ఇది తొలిసారేమీ కాదు. 2000 మార్చి 21న అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత్‌లో పర్యటిస్తున్న వేళ అనంత్‌నాగ్ జిల్లా చట్టీసింగ్‌పురాలో టెర్రరిస్టులు చెలరేగిపోయారు. ఏకంగా 36 మంది సిక్కులను కాల్చి చంపారు. 2000లోనే అమర్‌నాథ్ యాత్రికులపై పహల్గాం బేస్ క్యాంప్ వద్ద జరిగిన ఉగ్ర దాడిలో 32 మంది మరణించారు. 60 మందికి పైగా గాయపడ్డారు. 2001లో 13 మంది, 2002లో 11 మంది అమర్‌నాథ్ యాత్రికులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారు. 2001 అక్టోబర్ 1న జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ప్రాంగణంపై జరిగిన ఆత్మాహుతి దాడికి 36 మంది బలయ్యారు. 2002లో జమ్మూ%-%శ్రీనగర్ హైవేపై ఉగ్రవాదులు అమర్చిన మందుపాతర పేలి నలుగురు భద్రతా సిబ్బందితో పాటు 19 మంది మరణించారు. 2003లో పుల్వామా జిల్లా నందిమార్గ్‌లో 24 మంది కశ్మీరీ పండిట్లను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారు. 2005లో పుల్వామాలో కిక్కిరిన మార్కెట్ ప్రాంతంలో కార్లో పేలుడు పదార్థాలు నింపి పేల్చేయడంతో 13 మంది పౌరులు, ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించారు. 100 మందికి పైగా గాయపడ్డారు. 2006లో 9 మంది నేపాలీ, బిహారీ కూలీలను కాల్చి చంపారు. 2017లో అమర్‌నాథ్ యాత్ర ముగించుకుని తిరిగొస్తున్న భక్తుల బృందంపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులకు 8 మంది బలయ్యారు.

### 100 రౌండ్ల కాల్పులు బాణసంచా అనుకున్నా

ఉగ్రవాదులు కాల్పులు జరుపుతుండగా ఒక పర్యాటకుడు మైదాన ప్రాంతాల్లో మిత్రునితో సరదాగా నడుస్తున్న వీడియో వైరల్‌గా మారింది. “తొలుత బాణసంచా కాలుస్తున్నారేమో అనుకుని అంతగా పట్టించుకోలేదు. కానీ కాల్పుల శబ్దం అంతకంతకూ పెరిగిపోయింది. అంతా హాహాకారాలు చేస్తూ పరుగులు తీస్తుండటంతో ఉగ్ర దాడి అని అర్థమై వెంటనే పరుగులు తీశాం. కనీసం 100 రౌండ్ల దాకా కాల్చారు” అని చెప్పుకొచ్చాడు.



## ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిల హవా..

**ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణతలో బాలురపై పైచేయి**

**ఫస్టియర్ బాలురు 57.83%.. బాలికలు 73.83%..**

**సెకండియర్ బాలురు 57.31%.. బాలికలు 74.21% ఉత్తీర్ణత**

**మొత్తంగా రెండేళ్లూ కలిపి 65.81 శాతం ఉత్తీర్ణత నమోదు**

**ఫలితాలు విడుదల చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో బాలికలు అత్యధిక శాతం ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరంలో బాలురు 57.83 శాతం పాసయితే, బాలికలు ఏకంగా 73.83 శాతం ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలోనూ బాలికలే పైచేయి సాధించారు. బాలుర ఉత్తీర్ణత శాతం 57.31 ఉంటే, బాలికల ఉత్తీర్ణత శాతం దాదాపుగా ఫస్టియర్ మాదిరే 74.21 శాతం నమోదైంది. మొత్తంగా (రెండేళ్ళు కలిపి) ఈ ఏడాది ఇంటర్ ఉత్తీర్ణత 65.81గా నమోదైంది. గత ఏడాదితో పోలిస్తే ఇది దాదాపు 5%ఎక్కువ. మార్చి 5 నుంచి 25వ తేదీల మధ్య ఇంటర్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షల ఫలితాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం ఇంటర్ బోర్డు కార్యాలయంలో విడుదల చేశారు. ఇంటర్ పరీక్షలకు రెండు సంవత్సరాలకు కలిపి 9,97,012 మంది హాజరయ్యారని, వీరిలో 6,56,099 మంది పాసయ్యారని భట్టి తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మొదటి, రెండో సంవత్సరం ఫలితాల్లో అత్యధిక శాతం ఉత్తీర్ణత నమోదు చేసిందని తెలిపారు.

# సివిల్స్ టాపర్ శక్తి

### శక్తి దూబే (1), హర్షిత (2) , అర్చిత్ (3)

### టాప్-5లో ముగ్గురు అమ్మాయిలే

**హర్షితా గోయల్‌కు రెండో ర్యాంక్, షా మార్గీకి నాలుగో ర్యాంక్**

**టాప్-25లో ఇద్దరు మనోళ్లే**

**తెలుగు రాష్ట్రాల్లో టాపర్‌గా సాయిశివాని.. 11వ ర్యాంకు**

**బన్న వెంకటేశ్‌కు 15వ ర్యాంకు సివిల్స్-2024 ఫలితాల విడుదల**



హైదరాబాద్: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించిన సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్%-%2024 ఫలితాల్లో అమ్మాయిలు అద్భుత ప్రతిభ కనబర్చారు. ఆలిండియా ఫస్ట్ ర్యాంకుతోపాటు తొలి ఐదు ర్యాంకుల్లో ఏకంగా మూడు ర్యాంకులు కైవసం చేసుకున్నారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన శక్తి దూబే ఫస్ట్ ర్యాంకు సాధించగా హర్షితా గోయ ల్ రెండో ర్యాంకు, షా మార్గీ చిరాగ్ నాలుగో ర్యాంకు సాధించారు. అబ్బాయిల్లో డోంగ్రే అర్చిత్ పరాగ్ మూడో ర్యాంకు, ఆకాశ్ గార్గ్ ఐదో ర్యాంకు సాధించారు. తొలి 25 ర్యాంకుల్లోనూ 11 ర్యాంకులను అతివలు సాధించి తమ సత్తా చాటారు. అలాగే టాప్%-%25లో ఇద్దరు తెలుగువాళ్లు ర్యాంకులు సాధించారు. తొలి 1,009 ర్యాంకుల్లో 725 మంది పురుషులు, 284 మంది మహిళలు ఉన్నారు. పరీక్షల్లో విజయం సాధించిన వారిలో జనరల్ కేటగిరీ నుంచి 335 మంది ఎంపికవగా ఆర్థికంగా వెనకబడిన వర్గాల నుంచి 109 మంది ఎంపికయ్యారు. ర్యాంకర్లలో 318 మంది బీసీలు, 160 మంది ఎస్సీలు, 87 మంది ఎస్టీలు ఉన్నారని యూపీఎస్సీ తెలిపింది. మొత్తంగా 1,129 ఖాళీలు ఉన్నట్లు కమిషన్ గతంలో పేర్కొంది. వాటిలో 180 ఐఏఎస్, 55 ఐఎఫ్ఎస్, 147 ఐపీఎస్, 605 గ్రూప్%-%ఏ పోస్టులు, 142 గ్రూప్%-%బీ పోస్టులు ఉన్నాయి.

### భిన్న నేపథ్యాలు..

ఆలిండియా టాపర్‌గా నిలిచిన శక్తి దూబే ఎటువంటి కోచింగ్ తీసుకోకుండానే ఐదో ప్రయత్నంలో ర్యాంక్ సాధించగా రెండో ర్యాంకర్ హర్షితా గోయల్ మూడో ప్రయత్నంలో సివిల్స్‌కు ఎంపికైంది. ఆమె ప్రస్తుతం చార్టర్డ్ అకౌంటెంట్‌గా ప్రాక్టీస్ చేస్తోంది. ఇక మూడో ర్యాంక్ సాధించిన 26 ఏళ్ల డోంగ్రే అర్చిత్ పరాగ్ స్వస్థలం మహారాష్ట్రలోని పుణే. అతను తమిళనాడులోని వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ పూర్తిచేశాడు. గతంలో ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేశాడు. 2023లో సివిల్స్ పరీక్షలో 153వ ర్యాంక్ సాధించినా మెరుగైన ర్యాంక్ కోసం ఈసారి ప్రయత్నించి అందులో సఫలీకృతమయ్యాడు. కంప్యూటర్ ఇంజనీరింగ్ చదివిన గుజరాత్‌వాసి, నాలుగో ర్యాంకర్ మార్గి చిరాగ్ షా ఐదో ప్రయత్నంలో సివిల్స్‌కు ఎంపికైంది. రెండో ప్రయత్నంలో ఐదో ర్యాంక్ సాధించి సివిల్స్‌కు ఎంపికైన 24 ఏళ్ల ఆకాశ్ గార్గ్ ఢిల్లీ గురుగోవింద్ సింగ్ ఇంద్రప్రస్థ యూనివర్సిటీలో బీటెక్ చదివాడు.

### మొత్తం 50 మందికిపైగా తెలుగు అభ్యర్థుల ఎంపిక!

సివిల్ సర్వీసెస్%-%2024 పరీక్షల ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు అభ్యర్థులు సత్తా చాటారు. మొత్తంగా 50 మందికిపైగా తెలుగు తేజాలు ర్యాంకులు సాధించారు. వరంగల్ జిల్లా శివనగర్‌కు చెందిన ఎట్టబోయిన సాయి శివాని అఖిల ఆలిండియా 11వ ర్యాంకు సాధించి తెలుగు రాష్ట్రాల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. యూపీఎస్సీ ప్రకటించిన 1,009 మంది ర్యాంకర్లలో దాదాపు 50 మందికిపైగా తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులున్నట్లు సమాచారం. వారిలో టాప్%-%20లో బన్న వెంకటేష్ 15వ ర్యాంకు సాధించగా 100 లోపు ర్యాంకులు సాధించిన వారిలో రావుల జయసింహారెడ్డి 46వ ర్యాంక్, చింతకింది శ్రవణ్‌కుమార్‌రెడ్డి 62వ ర్యాంకు, సాయి చైతన్య జాదవ్ 68వ ర్యాంకు ఉన్నారు. అలాగే ఎన్.చేతనరెడ్డి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివ గణేష్ రెడ్డి 119వ ర్యాంకు, నేలటూరు శ్రీకాంత్‌రెడ్డి 151వ ర్యాంకు సాధించారు. నెల్లూరు సాయితేజ 154వ ర్యాంకు, కొలిపాక శ్రీకృష్ణ సాయి 190వ ర్యాంకు సొంతం చేసుకున్నారు.

### 230 మందితో రిజర్వ్ జాబితా..

యూపీఎస్సీ నిబంధనల ప్రకారం మరో 230 మందిని సంస్థ రిజర్వ్ జాబితాలోకి చేర్చింది. అందులో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ కేటగిరీలతోపాటు సెంట్రల్ సర్వీసెస్ గ్రూప్%-%ఏ, గ్రూప్%-%బీ కేటగిరీల్లో ఈ అభ్యర్థులు ఎంపికయ్యారు. గతేడాది జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించిన యూపీఎస్సీ.. ఇందులో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20 నుంచి 29వ తేదీ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించింది. మెయిన్స్‌లో మెరుగైన ఫలితాలు సొంతం చేసుకున్న వారికి ఈ ఏడాది జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహించి తాజాగా తుది ఫలితాలను ప్రకటించింది.

### టాప్%-%25 ర్యాంకర్లు

శక్తి దూబే (1), హర్షితా గోయల్ (2), డోంగ్రే అర్చిత్ పరాగ్ (3), షా మార్గీ చిరాగ్ (4), ఆకాశ్ గార్గ్ (5), కోమల్ పునియా (6), ఆయుషీ బన్సాల్ (7), రాజ్‌కృష్ణ ఝూ (8), ఆదిత్య విక్రమ్ అగర్వాల్ (9), మయాంక్ త్రిపాఠి (10), సాయి శివాని (11), ఆశీ శర్మ (12), హేమంత్ (13), అభిషేక్ వశిష్ట (14), బన్నా వెంకటేశ్ (15), మాధవ్ అగర్వాల్ (16), సంస్కృతి త్రివేది (17), సౌమ్యా మిశ్రా (18), విభోర్ భరద్వాజ్ (19), త్రిలోక్ సింగ్ (20), దివ్యాంక్ గుప్తా (21), రియా సైనీ (22), బి.శివచంద్రన్ (23), ఆర్. రంగ మంజు (24), ఝీ ఝీ ఏఎస్ (25).

## ఢిల్లీలో బిజీబిజీగా చంద్రబాబు..

పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన నిధుల విడుదల, పనుల పురోగతిపై చర్చించినట్లు సమాచారం. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు తొలి దశను పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రిని కోరారు. అనంతరం, పోలవరం ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు రావాల్సిందిగా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. అలాగే, రాయలసీమ ప్రాంతానికి సాగు, తాగునీరు అందించడంలో కీలకమైన బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయడంతో పాటు, అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గోదావరి వరద జలాలను పోలవరం ప్రాజెక్టు ద్వారా తరలించి, పెన్నా నదితో అనుసంధానించే బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం లభిస్తే రాయలసీమ నీటి కష్టాలు తీరతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తుందని ఏపీ ప్రభుత్వం ఆశిస్తోంది.

## సమష్టితత్వంతో ఏదైనా సాధ్యమని హిరోషిమా చాటింది

పలువురు వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలతో సమావేశమైంది. తొలుత హిరోషిమా ప్రిఫెక్చురల్ (రాష్ట్ర ప్రభుత్వం) అసెంబ్లీకి రేవంత్ బృందం విచ్చేయగా వారికి స్పీకర్ తకాషి నకమోటో, శాసనసభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ‘శాంతి, స్థిరత్వం, సమృద్ధి లాంటి విలువలను పంచుకుందాం. పెట్టుబడులకు పరస్పర సహకారం, భాగస్వామ్యం గురించి మాట్లాడటానికి వచ్చాం. కలసికట్టుగా మెరుగైన, పచ్చని, సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మిద్దాం’అని అక్కడి ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే 50కిపైగా జపాన్ కంపెనీలు తెలంగాణలో పనిచేస్తున్నాయని.. మరిన్ని కంపెనీలను ఏర్పాటు చేయాలని అక్కడి పారిశ్రామికవేత్తలను కోరారు. తెలంగాణను సందర్శించి రాష్ట్ర ప్రగతిని స్వయంగా చూడాలని హిరోషిమా ప్రభుత్వ అధికారులు, పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. అలాగే హిరోషిమా డిప్యూటీ గవర్నర్‌తో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ఆ తర్వాత హిరోషిమా చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులతో సీఎం సమావేశమయ్యారు. అనంతరం హిరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అణుబాంబు డోమ్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు నివాళులర్పించారు. ఆపై అక్కడి గాంధీ మెమోరియల్ వద్ద పుష్పాంజలి ఘటించారు. జపాన్ పర్యటన ముగించుకున్న సీఎం రేవంత్ బుధవారం హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు.

### పెట్టుబడులు రూ. 12,062 కోట్లు.. 30,500 ఉద్యోగాలు

జపాన్ పర్యటనలో రూ. 12,062 కోట్ల పెట్టుబడులు, 30,500 ఉద్యోగాల సృష్టికి ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఇందులో అత్యధికంగా ఎన్‌టీటీ డేటా%-%నెయిసా నెట్‌వర్క్స్ హైదరాబాద్‌లో రూ. 10,500 కోట్ల పెట్టుబడితో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకుందని పేర్కొంది. అలాగే మారుబెని కంపెనీ రూ. వెయ్యి కోట్ల ప్రారంభ పెట్టుబడి ద్వారా హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండ్రస్టియల్ పార్క్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుందని.. మొత్తంగా రూ. 5,000 కోట్ల పెట్టుబడుల అంచనాతో 30 వేల ఉద్యోగాల కల్పనకు ముందుకొచ్చిందని ప్రభుత్వం వెల్లడించింది. తోషిబా అనుబంధ కంపెనీ టీటీడీఐ హైదరాబాద్ శివార్లలో మూడో విద్యుత్ పరికరాల ప్లాంట్ ఏర్పాటు కోసం రూ. 562 కోట్ల పెట్టుబడి పెట్టేలా ఒప్పందం కుదుర్చుకుందని వివరించింది. టామ్‌కాతో కుదిరిన ఒప్పందం ద్వారా 500 ఉద్యోగాలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రభుత్వం చెప్పింది.





## కీ"శే" ఏచూరి సర్వేశ్వరరావు

## 4వ వర్ధంతి సందర్భంగా జరిగిన భోజనం ప్యాకెట్స్ పంపిణీ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 22, కారంపూడిబీ

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద కీర్తిశేషులు ఏ చూరి సర్వేశ్వరరావు 4వ వర్ధంతి సందర్భంగా అన్నప్రసాద భోజనాల ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన ఏచూరి అన్నపూర్ణమ్మ కుమారుడు ఏచూరి ఫణేంద్ర ధర్మపత్ని ప్రియాంక, చిట్టిప్రోలు పూర్ణచంద్రరావు ధర్మపత్ని సంధ్యారాణి కుటుంబ సభ్యులు సహకారం అందించారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయాలను ఆకస్మిక తనిఖీచేసిన ఎంపీడీఓ

జన సముద్రం న్యూస్' ఏప్రిల్ 22,ఒంటిమిట్ట: ఒంటిమిట్ట మండలములోని సాలాబాద్ సచివాలయం, రాచగుడిపల్లి సచివాలయం,పెన్నపేరూరు సచివాలయం మరియు గంగ పేరూరు సచివాలయములను ఒంటిమిట్ట ఎంపీడీవో కులాయి బాబు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది, సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ, సచివాలయ మునకు వివిధ సమస్యలతో వచ్చు ప్రజలతో ఎలా నడుచుకోవాలో సిబ్బందికి తెలియజేశారు. పరిపాలనకు సంబందించిన వివిధ అంశములుపై మరియు సర్వేలు ఎలా పూర్తి చేయాలో సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు శివకుమార్,అంజన్ కుమార్,మల్లికార్జున,పరిమళ,సౌజన్య మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడము జరిగినది

## భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర

## అధ్యక్షుల కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బత్తుల రాంబాబు.





పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 22.

నందమూరి ఇంటి ఆడపడుచు నందమూరి తారక రామారావు కుమార్తె రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు , మాజీ కేంద్ర మంత్రివర్యులు మరియు రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు అయిన దగ్గుపాటి పురందేశ్వరి కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి పలనాడు జిల్లా ఓ బి సి ప్రధాన కార్యదర్శి బత్తుల రాంబాబు.



## బొత్తలపాలెం ఆదర్శ పాఠశాలలో అట్టహాసంగా సాంస్కృతిక ప్రదర్శన.

దామరచర్ల మండలం.ఏప్రిల్ 22.(జనసముద్రం న్యూస్): పాఠశాలలో వార్షిక దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని బొత్తలపాలెం ఆదర్శ పాఠశాలలో అంగరంగ వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు,అందులో భాగంగా విద్యార్థులు చక్కని నృత్య ప్రదర్శనలు, మరియు ఆత్మ రక్షణ కోసం చేసే కరాటే ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి ,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు చిన్న వయసు నుంచి క్రమశిక్షణను పాటించాలని జీవితంలో ఎప్పటికీ విలువలను మర్చిపోవద్దని నైతిక విలువలను ఆచరిస్తూ చదువుల్లో ఆటలలో రాణించాలని అన్నారు,ప్రిన్సిపాల్ పోతురాజు నరహరి మాట్లాడుతూ ఆటపాటలతో చురుకుగా ఉన్నవారు చదువుల్లో కూడా రాణించి జీవితంలో ఉన్నతమైన శిఖరాలకు చేరాలని అన్నారు,ఇట్టి కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ లావూరి నాగలక్ష్మి, ఆయాజ్, భాస్కర్,రాజు,రాము,శ్రీను,బాబ్లీ,హుస్సేన్,ప్రసాద్,సమీనా,శ్రావణ్,రాంబాబు,సతీష్,రహీం,లక్ష్మణ్,అనిత,యాదగిరి,సఫీనా,రవికాంత్,విద్యాసాగర్,కవిత,దుర్గా,లలిత తదితరులు పాల్గొన్నారు.

# బాబా ఉత్సవాల నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు చేపట్టాలి.

## జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 22:- శ్రీ సత్య సాయి బాబా 100వ జన్మ దినోత్సవ వేడుకలలో భాగంగా జరిగే కార్యక్రమాలను జిల్లా ప్రభుత్వ యంత్రాంగం తరపున ముందస్తు ప్రణాళిక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం పుట్టపర్తి జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,డిఆర్ఓ విజయసారథి,సత్య సాయి బాబా ట్రస్ట్ సభ్యులతో కలిసి బాబా ఉత్సవాలపై అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం నవంబర్ మాసం లో జరగనున్న శ్రీ సత్య సాయి బాబా జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు.అలాగే వేడుకల్లో పాల్గొనేందుకు భారత దేశ ప్రధాని కూడా రానున్న తరుణంలో పకడ్బందీగా అన్ని ఏర్పాట్ల చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా రెవెన్యూ, పోలీసు, శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులతో జిల్లా అధికారులు సమన్వయ సహకారాలతో తమకు అప్పగించిన పనులను ఆయా శాఖల ద్వారా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమాలలో చేపట్టవలసిన పనులకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో సమీక్షిస్తూ పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ఇలా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టపర్తి విమానాశ్రయలో ప్రత్యేక హెలిప్యాడ్ ల ఏర్పాటుతో పాటు అదనంగా హైలిప్యాడ్ల ఏర్పాటుకు అవసరమైన స్థలాల గుర్తింపు, భద్రతా చర్యలు ట్రాఫిక్, పోలీస్ బందోబస్తు,రవాణా సేవలు,నిరంతర విద్యుత్ సరఫరా,త్రాగునీటి సౌకర్యం, పట్టణ సుందరీకరణ పనులు, భక్త జనుల కోసం తాత్కాలిక బస్సు స్టేషన్లఏర్పాట్లు, తాత్కాలిక వసతి,మొబైల్ టాయిలెట్స్,చిత్రావతి నది సుందరీకరణ,భద్రతా చర్యలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ ఉత్సవాలపై సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్సవైద్య శిబిరాల ఏర్పాటు, పంచాయితీ మరియు మున్సిపల్ శాఖ ద్వారా పారిశుద్ధ్య పనులు,పార్కింగ్, విద్యుత్తు మరియు త్రాగునీటి సరఫరా లాంటి తదితర లాంటి ముఖ్య విభాగాల ద్వారా సేవలందించాల్సి ఉంటుందన్నారు.అలాగే మునిసిపాలిటీ పరిధిలో చేపట్టవలసిన పనులు కూడా ప్రణాళికా బద్ధంగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు.డిఆర్ఓ నేతృత్వంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు ప్రస్తుత పనులపై పర్యవేక్షణ చేపట్టాలన్నారు.అలాగే హెల్ప్ డెస్క్ ఏర్పాటుకు టూరిజం అధికారులు చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ ఆధ్వర్యంలో చిత్రావతి నది నందు గజ ఈతగాలను సిద్ధం చేయాలని,పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి మున్సిపాలిటీ అధికారులు పుట్టపర్తి ఆర్డిఓ పర్యవేక్షణలో కార్యక్రమాలు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.గౌరవ ప్రధానమంత్రి వచ్చి వెళ్లే వరకు చేయాల్సిన ఏర్పాట్ల విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ పుట్టపర్తి డిఎస్పి ఆధ్వర్యంలో బుక్కపట్నం కర్ణాటక నాగేపల్లి, ఫైర్ ఆఫీసు ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూముల్లో వాహనాల పార్కింగ్ స్థలాల గుర్తింపు ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు.వేడుకలలో పాల్గొనే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చిన్న పొరపాట్లకు తావివ్వరాదన్నారు.విధుల్లో ఏవైనా సమస్యలు ఉంటే ఇప్పటినుండే జాగ్రత్తగా వాటిని పరిశీలించుకుని పరిష్కార మార్గాల చర్యలు చేపట్టాలన్నారు.జయంతి ఉత్సవాలకు హాజరయ్యే భక్తజనులకు మరియు సామాన్య ప్రజలకు అంతరాయాలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ,సత్య సాయి ట్రస్ట్ సభ్యులు చలం రోమల్, డి ఆర్ డి ఎ పి డి నరసయ్య,డిపిఓసమత,పోలీసు,దేవాదాయ,విపత్తు నిర్వహణ, ఏపీఎస్పీ డీసీఎల్, మత్స్య శాఖ, మున్సి పల్ తదితర సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమాజమే ప్రధాన లక్ష్యం

## జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్




పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 22:-ఆరోగ్యమైన పిల్లలతో ఆరోగ్యమైన సమాజం నిర్మించడమే పోషణ అభియాన్ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ తెలిపారు.మంగళవారం ఉదయం పుట్టపర్తి లోని సాయి ఆరామం లో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ పక్వాడ పోషణ ఆహార పక్షోత్సవాల ముగింపు కార్యక్రమాల భాగంగా జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పోషక వారోత్సవాలు ప్రాముఖ్యతను తెలియజేశారు.ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ పక్వాడ పోషకాహార పక్షోత్సవాలు - 2019 లో భారత ప్రభుత్వం ద్వారా ప్రారంభించ బడినట్లు తెలిపారు.ఈ దేశమంతటా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడియస్ శాఖ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో 15 రోజులపాటు ఈ వేడుకలు నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. పోషణ్ పఖ్వాడా 2025 అనేది మహిళలు మరియు పిల్లలపై ప్రధానంగా దృష్టి సారించి పోషకాహార భారత్ ను నిర్మించే దిశగా ఒక అడుగు ముందుకెళ్తున్నట్లు తెలిపారు.భారత ప్రభుత్వంలోని దేశవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలతో పాటు సమాజాన్ని చైతన్య పరిచే దిశగా పలు అంశాలపై కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిపారు.అందులో భాగంగా ఈ సంవత్సరం 7న పోషణ్ పక్వాడ వేడుకల నిర్వహణలో ముఖ్యంగా జీవితంలో మొదటి 1000 రోజుల సంరక్షణపై శ్రద్ధ వహించుట అనే విషయం గురించి ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్య సూత్రాలను పాటించాల్సి ఉందని అలాగే ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు.గర్భస్థ దశ (270 రోజులు నుండి బిడ్డ పుట్టిన 2 సంవత్సరాల వరకు (365-365) ప్రత్యేక పోషహార సంరక్షణ గురించి అవగాహన కలిగి ఉండి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని గర్భం దాల్చిన మొదటి రోజు నుండే ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలతో పాటు పోషక విలువలు ఉన్న ఆహారం గర్భధారణ తీసుకోవాల్సిన అవసరముంటుంది అన్నారు. అదే సమయంలో 4 సార్లకు తక్కువ కాకుండా ఆసుపత్రికి వెళ్ళి వైద్య పరీక్షలు తప్పని సరిగా చేయించుకోవాలని తెలిపారు.అలాగే వైద్యుల సూచన మేరకు టీటీ ఇంజెక్షన్వేయించుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయ్యేలా నిర్ణయం తీసుకోవాలని బిడ్డ పుట్టిన వెంటనే 1 గంటలోపు తల్లిపాలు (ముర్రు పాల తో పాటు 0 డోస్ వ్యాక్సిన్ వేయించాలని అన్నారు.పుట్టిన నాటి నుండి 3 సంవత్సరాల వరకు ప్రతి నెల ఎత్తు మరియు బరువులను తీయించాలని,3 నుండి 5 సంవత్సరాల వరకు 5 నెలలకు ఒకసారి ఎత్తు మరియు బరువులను పరీక్షించుకోవాలన్నారు.సరైన మంచి పోషకాహారము, పరిశుభ్రమైన ఆహారం ద్వారా పిల్లలలో పోషకాహార లోపంను నివారించవచ్చునని కలెక్టర్ తెలిపారు.పోషణ్ పఖ్వాడా ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలను ప్రోత్సహించడం ద్వారా బాల్యంలో ఊబకాయం నివారణపై కూడా దృష్టి పెడుతుందని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా అమలు చేస్తున్న కార్యక్రమాలపై ముఖ్యంగా జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలతో పాటు గిరిజన తండాలలో పోషణ్ పక్వాడ పై విస్తృతంగా అవగాహన చైతన్య కార్యక్రమాల చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఆ తర్వాత పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని కలెక్టర్ చేతుల మీదుగా నిర్వహించారు. అలాగే సామూహిక శ్రీమంతాలు జరిగాయి.చివరిగా పోషక పక్వాడా పై ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించారు. తదనంతరం క్షేత్రస్థాయిలో ఐసిడిఎస్ శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న పోషణ పక్వాడ పోషక ఆహార స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమములో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ,డిఆర్డిఏ పిడి నరసయ్య,ఐసిడిఎస్ పిడి శ్రీదేవి,డి యం హెచ్ ఓ పై రోజా బేగం,జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణయ్య,12 ప్రాజెక్టుల సిడిపిఓలు,పోషణ అభియాన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ సుదీష్ వర్మ డి సి పి ఓ మహేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు,డిసిపియు సిబ్బంది,ఓఎస్సీ సిబ్బంది, శిశుగృహ సిబ్బంది, ఐసిడిఎస్ ఉద్యోగులు తది తరులు పాల్గొన్నారు.

# సిపిఐ కార్యాలయంలో మొట్టమొదటి సోషలిస్టు

# వ్యవస్థాపకుడు లెనిన్ మహాశయుడు 155 వ జయంతి సందర్భంగా ఘన నివాళి






జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 22, నర్సరావుపేట.

జార్ చక్రవర్తుల రాజ్యాన్ని కుప్పకూల్చి అక్టోబర్ సోషలిస్టు వ్యవస్థని జయప్రదం చేయటంలో కీలక పాత్ర పోషించినటువంటి మహోన్నత వ్యక్తి లెనిన్ మహాశయుడని, కారల్ మార్క్స్ సిద్ధాంతాన్ని ఆచరణలో చూపినటువంటి మొట్టమొదటి వ్యక్తి లెనినమహాసేన. ఎన్నో దేశాలకి స్వతంత్రం కోసం పోరాటాలు చేస్తున్నటువంటి దేశాలకు అండగా ఉండి తోడుగా ఉన్నటువంటి మహానుభావుడు మహాశయుడని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. ఆయన మాట్లాడుతూ నేటి యువతకి లేని మహాశయుడు ఆదర్శనీయుడని ఆయన అన్నారు. లక్షల పుస్తకాలు చదివి ప్రపంచానికి తన విజ్ఞానాన్ని పంచినటువంటి వ్యక్తి లెనిన్ అన్నారు. సామ్రాజ్యవాదుల వెన్నులో వణుకు పుట్టించినటువంటి గొప్ప నాయకుడు లెనిన్ అన్నారు. అనేక దేశాలకి ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందించి భారతదేశానికి కూడా తన వంతు సహకారం అందించి, రష్యా ఫెడరేషన్తో భారతకు మంచి భవిష్యత్తు ఉండేలా ప్రణాళికలను ఏర్పాటు చేసినటువంటి లెనిన్ మహాసేనుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, కోటేశ్వరరావు, వెంకట్రావు, సాయి పవన్, శ్రీను, వెంకటేశ్వర్లు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ భవనం స్థలం కొరకు సబ్ కలెక్టర్ కి వినతి.

దామరచర్ల మండలం.ఏప్రిల్ 22.(జనసముద్రం న్యూస్):మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవనం కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని మిర్యాలగూడ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ ని మండల దళిత సంఘాల నాయకులు కలిసి వినతి పత్రం అందజేసారు,ఇట్టి కార్యక్రమంలో కొమ్ము దాసు,భైరం నరసయ్య,సందాల సదానందం,మహంకాళి రాజేష్,సందాల శంబయ్య, భైరం బిక్షం,పల్లా సుదర్శన్,భైరం రవీందర్ తదితరులు ఉన్నారు.



## కృష్ణారెడ్డి మృతదేహానికి

## నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి

రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 22 రామాపురం మండలం, హస్నాపురం గ్రామం, వడ్డేపల్లి కు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు చదిపిరాళ్ల కృష్ణారెడ్డి కుమారడు విశ్వనాథ్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు వెంటనే సంఘటన స్థలముకు చేరుకొని ఆయన పార్థివాదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారితో వైస్సార్సీపీ నాయకులు సుదర్శన్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాజారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, తదితరులు.

# భవిష్యత్తు తరాలకు భూమి వనరులను రక్షించండి

### సెయింట్ జోసెఫ్స్ కళాశాలలో ఘనంగా ఎర్త్ డే







జన సముద్రం న్యూస్, జ్ఞానపురం, విశాఖపట్నం ,ఏప్రిల్22 భూమి మొత్తం జీవవైవిధ్యానికి నిలయం మరియు అనేక సహజ వనరులకు ప్రధాన వనరు. ఏప్రిల్ 22న ప్రపంచవ్యాప్తంగా ఎర్త్ డే జరుపుకుంటారు. ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్స్ మహిళా కళాశాల యొక్క ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ర్యాలీని నిర్వహించాయి. విద్యార్థులను ఉద్దేశించి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఎర్త్ డే థీమ్ “మన శక్తి, మన గ్రహం” . దీని ద్వారా శుభ్రమైన, పునరుత్పాదక ఇంధన వనరులకు మారడం మరియు ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ న్యాయాన్ని ప్రోత్సహించడం యొక్క ఆవశ్యకతను హైలైట్ చేస్తుంది. పునరుత్పాదక శక్తికి మారడానికి మరియు వాతావరణ న్యాయాన్ని నిర్ధారించడానికి వ్యక్తులు, సంఘాలు మరియు ప్రభుత్వాల సమిష్టి శక్తిని ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను ఇది నొక్కి చెబుతుంది. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి సౌర, పవన మరియు జల వనరుల వంటి పునరుత్పాదక వనరుల వాడకం గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తీవ్రంగా తగ్గిస్తుంది అన్నారు. అలాగే శక్తి-సమర్థవంతమైన ఉపకరణాలకు మారడం డి, సౌర లేదా గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వడం, సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌లను నివారించడం, చెట్లను నాటడం, పర్యావరణ అనుకూల జీవనశైలి మరియు స్థిరమైన పర్యావరణ పద్ధతులు పాటించడం భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ రోజు మన చర్యలు రేపటి గ్రహాన్ని రూపొందిస్తాయి. తరువాత, భవిష్యత్తు తరాలకు భూమిని మెరుగైన ప్రదేశంగా మార్చడానికి అవగాహన సందేశాలతో కూడిన ప్లకార్డులను పట్టుకుని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పోస్టర్ పెయింటింగ్ మరియు నినాద రచన పోటీలు నిర్వహించబడ్డాయి. ఉత్తమ ఎంట్రీలకు బహుమతులు కూడా అందించబడ్డాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ విద్యార్థులను అభినందించారు మరియు నీటిని సంరక్షించాలని, క్యాంపస్‌ను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ సభ్యులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# నామవరం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై దాడులు



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 22 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, డిస్ట్రిక్ట్ ప్రోహినబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారం చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో చింతలపూడి మండలం లోని నామవరం గ్రామము కు చెందిన పరారీ లో ఉన్న బోడా రాములు అను వ్యక్తి నీ అదుపులోకి తీసుకొని , చింతలపూడి కోర్టు నందు హాజరు పరచగా , మేజిస్ట్రేట్ వారు రిమాండ్ విధించారు! అలాగే నామవరం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించగా హాలవతు పద్మ అను మహిళ కు సంబంధించిన (50) లీటర్ల పులిసిన బెల్లపు ఊట ధ్వంసం చేసి, ఆమె పై పరారీ కేసు నమోదు చేయడమైనది!అలాగే కామవరపుకోట మండలం, ఆడమిల్లి గ్రామము కు చెందిన పాత నాటు సారాయి కేసులలో నిందితులు గా ఉన్న జజ్జవరపు మరియదాసు, ఆడమిల్లి అర్జునరావు లను కామవరపుకోట మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట 129 చట్టం ప్రకారం హాజరు పరచి , బైండ్ ఓవర్ నమోదు చేయడమైనది!ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు!



# 296, 388 జిఓ పట్టాలు రిజిస్ట్రేషన్స్ చేయాలి

**జిఓ నెం 30 ప్రకారం పేదల ఇళ్లకు పట్టాలు మంజూరుచేయాలి**

**చినగదిలి తహసీల్దార్ ఆఫీస్ ఎదుట ధర్నాలో**

**-సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. కె. ఎస్. వి. కుమార్ డిమాండ్**



జనసముద్రం న్యూస్,ఆరిలోవా,విశాఖపట్నం,ఏప్రిల్22 మధురవాడ, ఆరిలోవ ప్రాంతాల్లో లక్షలాదిమంది పేద, మధ్యతరగతి ప్రజలకు 2015, 2017 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 296, 388 జిఓల ప్రకారం ఇచ్చిన పట్టాలను రిజిస్ట్రేషన్ చేయాలని, జిఓ 30 ప్రకారం పేదల ఇళ్ళకు పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ కె ఎస్ వి కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మద్దిలపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం విశాఖ రూరల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద కొత్త పట్టాలు, గతంలో ఇచ్చిన పట్టాలకు రిజిస్ట్రేషన్‌కోసం వేలాదిమందితో ఆందోళన చేపట్టింది. జోన్ కార్యదర్శి వి కృష్ణా రావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో కుమార్ పాల్గొని మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ప్రభుత్వభూముల్లోనూ, పోరంబోకు స్థలాల్లోనూ, కొండవాలు, మురికివాడల ప్రాంతాల్లోనూ రేకులు షెడ్, శ్లాబులు వేసుకొని జీవిస్తున్నవారికి ప్రభుత్వం రిజిస్ట్రేషన్‌తో కూడిన పట్టా మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. వివాదస్పద స్థలాల్లో ఉన్న వారికి ప్రభుత్వమే పరిష్కారం చూపి వారికి పట్టాలు మంజూరు చేయాలన్నారు. ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాలు తలదాచుకోవడానికి ప్రభుత్వ సొంతంటి కళ ఎలాగూ నెరవేర్చలేకపోతున్నదని, కనీసం పేదలు వేసుకున్న ఇళ్ళకు పట్టా కాగితం ఎందుకు ఇవ్వడం లేదన్నారు. జైల్ రోడ్డులో ఉన్న రామకృష్ణాపురం లో 600 మంది బడుగు బలహీన వర్గాలకు పట్టాలు ఇవ్వకుండా మోసగిసాగిస్తున్నారని ఆరోపించారు. నేడు ప్రభుత్వం ఇళ్ళు, ఇళ్ళపట్టాలు ఇస్తున్నామని ఆర్భాటం, జివోలు తప్ప వాటిని పేదవాడికి అమలు చేయడంలేదని విమర్శించారు. జిఓ నెం 296, 388 ప్రకారం కొంతమందికి పట్టాలు జారీచేయగా వీటికి మార్కెట్ వాల్యూ పట్టాలు మంజూరు చేస్తామని చెప్పి కొద్దిమందికి పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుంది. ఈ పట్టాలు రిజిస్ట్రేషన్ చేస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీ నెరవేరలేదు. తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు అయిపోతున్నాయని ప్రజల్ని నమ్మించి మోసగించడంతో వైసిపిని ఓడించి నేడు టిడిపి కూటమికి పట్టంకట్టారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని కోరారు. పట్టా రిజిస్ట్రేషన్ అయితే పట్టాదారుని తదనంతరం పిల్లల పేరుకు మారడంతో పాటు వారి కుటుంబ అవసరాలకోసం బ్యాంకులో తనఖాపట్టి లోన్లు తీసుకోవడానికి, ఆడపిల్లలు పసుపుకుంకుమల క్రింద ఇవ్వడానికి ఉపయోగపడుతుందన్నారు. కనుక తక్షణమే పట్టాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలని, పట్టాలు లేనివారికి పట్టా మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. కబ్జాదారులకు, రాజకీయ అండదండలున్నవారికి ఎటువంటి ఆటంకాలు లేకుండా పట్టాలు ఇవ్వడమే కాకుండా వాటిని రిజిస్ట్రేషన్ కూడా చేయడానికి సహకరించకపోవడం దురదృష్టకరమన్నారు. పేదలు, బలహీనవర్గాల ప్రజలకు కూడా ఆటంకాలను తొలగించి ప్రతి ఇంటి యజమానికి శాశ్వత పట్టా మంజూరు చేయాలని కోరారు. లేనిపక్షంలో మండలంలో అన్ని కాలనీల నుండి ప్రజలను కదిలించి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మద్దిలపాలెం జోన్ సభ్యులు డి.అప్పలరాజు, డి.కొండమ్మ, డి.నాగరాజు, పి.శంకరరావు, పి.వెంకటరావు, కె.కుమారి, కాంత, ఐసి నాయుడు, ఈ ఆదినారాయణ, జే ఆర్ నాయుడు, రామకృష్ణ పురం గ్రామ సంఘం నాయకులు బాబురావు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## నరసరావు పేట 1వ మరియు 2వ పట్టణ పోలీసు

## స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్.





జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 22, నరసరావుపేట:-ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలి. దీర్ఘకాలిక పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించండి. పెండింగ్ కేసులను తగ్గించాలని, దొంగతనం కేసులలో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీ పై దృష్టి సారించాలి. ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలకు మరింత చేరువ కావాలి.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి, సిబ్బంది పనితీరును,మొత్తం రికార్డులను ఎఫ్ ఐ ఆర్ ఇండెక్స్, కేసు డైరీలను, రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ సంధర్భంగా యస్.పి నరసరావు పేట1వ పట్టణ మరియు 2వ పట్టణ పోలీసు స్టేషన్ సిఐ లకు మరియు పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు...రిసెప్షన్ నందు హాజరుగా ఉన్న మహిళా కానిస్టేబుల్ తో ఎస్.పి ఫిర్యాదుదారులు వచ్చినప్పుడు రిసెప్షన్ కానిస్టేబుల్ వారితో మెలగవలసిన విధానము మరియు ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేసినప్పుడు వారికి అందజేయవలసిన రసీదు గురించి సూచనలు చేసినారు.విచారణలో ఉన్న కేసుల యొక్క పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి క్షుణ్ణంగా పరిశీలించారు.దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని, తగిన సూచనలు సలహాలను చేశారు.విచారణ దశలో ఉన్న పోక్సో కేసులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెండింగ్ కు గల కారణాలు తెలుసుకుని, వాటి విచారణ వేగవంతం చేయడానికి పలు సూచనలు చేసారు.రౌడీషీటర్ లపై నిరంతర ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వివిధ కేసుల సిడి ఫైల్స్ ను, ఇతర రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసారు. పెండింగ్ లో ఉన్న కేసులను ప్రణాళికాబద్ధంగా త్వరితగతిన పూర్తిచేయాలని, ముద్దాయిలను అరెస్ట్ చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. రెండు పోలీస్ స్టేషన్ ల పరిధిలో విజబుల్ పోలీసింగ్ నిర్వహించి అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా చూడాలని, సమస్యలు ఉండే ప్రదేశాలను గుర్తించి బీట్లను పెంచి గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. అక్రమ మద్యం, అక్రమ ఇసుక, గంజాయి మొదలైన నిషేధిత పదార్థాల అక్రమ రవాణా, నిల్వలపై దృష్టి సారించాలని సూచించారు.గ్రామ/వార్డు సచివాలయాల పోలీసుల సహకారంతో మహిళలపై జరుగుతున్న నేరాల అరికట్టడంపై దృష్టి పెట్టి, వాటిని అరికట్టాలని తెలిపారు.అంతేకాకుండా సైబర్ నేరాలు, ముఖ్యంగా లోన్ యాప్ ల మోసాలు, ఫోక్సో నేరాలపై విస్తృతంగా అవగాహన కలిగించాలని ప్రత్యేకంగా ఆదేశించినారు.పోలీస్ అధికారులు మరియు సిబ్బంది యొక్క యోగక్షేమాల విషయంలో ఎటువంటి సమస్య ఉన్నా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందే వ్యవస్థకు వెన్నెముక అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట డిఎస్పి కె. నాగేశ్వరరావు , నరసరావుపేట 1వ పట్టణ సి.ఐ ఎమ్.వి . చరణ్ , నరసరావుపేట రెండో పట్టణ సీఐ ఎమ్.హైమా రావు ,నరసరావు పేట 1వ పట్టణ ఎస్సై వంశీ కృష్ణ, నరసరావుపేట 2వ పట్టణ ఎస్సైలు ఎల్.ప్రియాంక, అశోక్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.



## చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆధ్వర్యంలో





జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 22

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నూతనంగా ప్రవేశపెట్టిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం స్థానిక సుబ్బరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద కూటమి నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి, ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్, జిల్లా రైతు నాయకులు కొత్తపూడి శేషగిరిరావు, జనసేన మండలం అధ్యక్షులు ఛీదరాల మధుబాబు, బిజెపి నాయకులు కొత్తపల్లి విజయ,నారాయణరావు, మరియు ఎస్ఎంసి సభ్యులు, మండల విద్యాశాఖ అధికారులు రామారావు, సిఎస్ కిరణ్ బాబు, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. మురళీకృష్ణ తదితరులు పాల్గొని ట్రై సైకిల్స్ కిట్స్ ని అందజేయడం జరిగింది.

## మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి లో గుర్తు తెలియని వృద్ధుని మృతదేహం



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 22, మాచర్ల.

గుర్తు తెలియని సుమారు 65 సంవత్సరాల వృద్ధుడు అనారోగ్యం కారణంగా మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో 108 ద్వారా ది.16/4/25 వ తేదీన చేర్పించి ఉన్నారు... అదే రోజు సాయంత్రం మెరుగైన వైద్యం కోసం పోలీసు ఎస్కార్ట్ ద్వారా నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించటం జరిగింది. ఫలితం లేకపోవటంతో అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా... ది.21/4/25 వ తేదీ సోమవారం సాయంత్రం చనిపోయారు... ఎవరైనా గుర్తించి, గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని తీసుకొని వెళ్ళగలరని పోలీస్ వారు కోరుతున్నారు.




## జల్ జీవన్ మిషన్ ద్వారా

## ప్రతి ఇంటికి తాగునీరు. మాచర్ల ఎమ్మార్వో.

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 22.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల నందు గల స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ నందు ఎమ్మార్వో అధ్యక్షతన స్థానిక ఎమ్మెల్యే సూచన మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా మాచర్ల మండలం నందు గల స్థానిక విజయపురి సౌత్ నందు ఆర్డిఓ తో కలిసి స్థల పరిశీలన చేసి గ్రామం నందు గల ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలి. ఈ సమావేశంలో ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది.

## అప్పులు బాధ తాళలేక మహిళ ఆత్మహత్య.



ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 22

ఓబులవారిపల్లి మండలం గాజుల కొత్తపల్లి అరుంధతి వాడ గ్రామానికి చెందిన సూర్య పల్లి. అరుణ వయస్సు 30 సంవత్సరాలు అప్పులు బాధ తాళలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె భర్త సూర్య పల్లి సుబ్రహ్మణ్యం తెలిపారు ఇటీవల అరటి వ్యవసాయ సాగు పంట నష్టం రావడం అలాగే అరిటాకులు వ్యాపారం చేయడం వల్ల అప్పులు చేసి అప్పులు ఇచ్చిన వారికి సమాధానం చెప్పలేక అప్పులు ఇచ్చిన వారికి మొఖం చూపించలేక ఆత్మ హత్య చేసుకున్నట్లు మహిళ భర్త తెలిపారు ప్రభుత్వం రైతులను ఆదుకొని ఆర్థిక ఊబిలో నుంచి బయటపడేలా ఆర్థిక సహాయం అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు అంతేకాకుండా కష్టం చేసి పిల్లలను పోషించే వారిని ప్రతి దినం వ్యవసాయ కూలీలు చేస్తూ అరటి పంట సాగు చేస్తూ వ్యవసాయ పనులకు వెళ్లి జీవనం సాగించేవారు రని పంటలు నష్టం వాటిల్లు రోజురోజుకు అప్పులు ఎక్కువ ఆత్మ హత్యకు పాల్పడినట్లు తెలిపారు



## సూపర్డెంట్ ఇంజనీర్

## అధ్యక్షతన మాచర్ల డివిజన్ నందు సమీక్షా సమావేశం.

పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 22.

పల్నాడు జిల్లా మాచర్ల మండలం ,మాచర్ల డివిజన్ కార్యాలయం నందు విద్యుత్ అధికారులతో సూపర్నెంట్ ఇంజనీర్ పల్నాడు వారు డాక్టర్ విజయ్ కుమార్ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింగయ్య మాచర్ల వారు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో విద్యుత్ రెవెన్యూ కలెక్షన్స్ గురించి మరియు ఇతర ఇతర డిపార్ట్మెంట్ చెందినటువంటి పనుల గురించి రివ్యూ చేయడం జరిగినది. ఈ సమావేశానికి డివిజన్ కు సంబంధించినటువంటి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్ , అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్స్ హాజరవ్వడం జరిగినది.

## స్టేట్ గెస్ట్ హౌస్ లో మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమం

### జిల్లా నలుమూలల నుంచి ప్రజాదర్బార్ కు భారీగా తరలివచ్చిన ప్రజలు



రాయచోటి, జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 22:-రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో మంత్రికి తెలియజేశారు. ఈ సమస్యలన్నీ ఓపికగా విన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంబంధిత అధికారులకు అప్పటికప్పుడే ఫోన్ చేసి బాధితుల సమస్యలు పరిష్కరించడం జరిగింది. ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలు వచ్చాయని భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి సమస్యలు పరిష్కరించాలన్నారు. రాబోయే రోజులలో అన్నమయ్య జిల్లాను సమస్యల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు.

## ఇంటర్ లో ఫెయిలయ్యానని విద్యార్థి ఆత్మహత్య

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.22)

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన రాసాల అరవింద్ యాదవ్ (16) భువనగిరి శ్రీ వైష్ణవి కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు.నేడు విడుదలైన ఫలితాల్లో ఫెయిల్ అయ్యానని మనస్థాపానికి గురై ఇంట్లో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు.విద్యార్థి మృతితో జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది.



## కేశవపూర్ అంగన్వాడి సెంటర్ 2 లో ప్రీ స్కూల్ డే

### తల్లులు పిల్లలు గర్భిణీలు ప్రీస్కూళ్లే ముఖ్య ఉద్దేశం

జనసముద్రం న్యూస్ హన్మకొండ ఏప్రిల్ 22:ఈరోజు కేశవపూర్ అంగన్వాడి సెంటర్ 2 లో ప్రీ స్కూల్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లులు పిల్లలు గర్భిణీలు ప్రీస్కూళ్లే ముఖ్య ఉద్దేశం తల్లులకు వివరించడం జరిగింది. పిల్లలు చేసిన యాక్టివిటీస్ తల్లుల ముందు ప్రదర్శించడం మరియు అసెస్మెంట్ కార్డ్స్ చూపించడం పిల్లలు చేసే ప్రతి కార్యక్రమాన్ని తల్లుల ముందు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో తల్లులు గర్భిణీలు బాలింతలు ,సుపర్వైసర్ ప్రసున,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ హనంకొండ జిల్ల ఇనుగాల శ్రీనివాస్, హై స్కూల్ హెడ్మాస్టర్ రామకృష్ణ సార్ మరియు అంగన్వాడీ టీచర్లు ఇనుగాల వసంత, జ్యోతి,రమ,శోభ తదితరులు పాల్గొన్నారు పోషణ పక్వాడా కార్యక్రమం ద్వారా పిల్లలను పరిశీలించి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది.

## ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి హుండీ లెక్కింపు



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఏప్రిల్ 22

ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి హుండీ లెక్కింపు మంగళవారం రోజు ఉదయం 9 గంటలకు లెక్కింపు జరగగా 20,69,829/- ఆదాయం వచ్చింది. మరియు 12 గ్రాముల మిశ్రమ బంగారం, 305 గ్రాముల మిశ్రమ వెండి, అంతేకాక 225 అమెరికా డాలర్స్ ,15 అరబ్ దర్హంస్,1 కువైట్ డైనర్5చైనీస్ యువాన్ 1000 జపాన్ యన్స్ కూడా వచ్చినవి. హుండీ లెక్కింపు ద్వారా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 2,94,257/- లు ఎక్కువ ఆదాయం సమకూరినది. సదరు ఉండి లెక్కింపు శ్రీ పి. సత్యనారాయణ పరిశీలకులు దేవాదాయ ధర్మ దాయ శాఖ కరీంనగర్ డివిజన్ వారి పర్యవేక్షణ లో కే. సుధాకర్ కార్యనిర్వహణాధికారి మరియు రేనోవేషన్ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. సదరు హుండీ లెక్కింపులో ఆలయ అర్చకులు మరియు సిబ్బంది మడిపల్లి వాలంటీర్లు శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు జమ్మికుంట వారు మరియుఈ కార్యక్రమంలో ధర్మకర్తలు.పరమేశ్వర్,రవికిరణ్,గోపాల్ రెడ్డి ,మలేష్, కిషన్ రెడ్డి, లావణ్యశ్రీనివాస్ ,చిరంజీవి,రామ్ రెడ్డి,నాగరాజు,మధుకర్ రెడ్డి, నారాయణ రెడ్డి,రాజేందర్,తిరుపతి రెడ్డి భక్తులు పాల్గొన్నారు.



## జెవైజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

### మృతుడు కుటుంబానికి ఆర్థిక సహయం అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.22) జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పిన్నింటి బాల్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జెవైజి ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ జిల్లా నాయకులు జడల యశిల్ గౌడ్ మంగళవారం రోజున మృతుడు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరమార్శించి మనోధైర్యం కల్పిస్తూ తనవంతు సహాయంగా రూ.10000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ముత్తిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ మాకోళ్ల సత్తయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండ స్వామి,బిఆర్ఎస్ నాయకులు మెరుగు సతీష్,మృతుడు కుటుంబ సభ్యులు,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో యాంటీ-డ్రగ్ కమిటీల సమావేశం

### -మాదకద్రవ్యాలపై సమగ్ర వ్యూహాలపై చర్చ





జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా హుజూరాబాద్, ఏప్రిల్ 22

హుజూరాబాద్ మండలంలోని యాంటీ-డ్రగ్ కమిటీల (ఏ డి సీస్)తో ఈరోజు ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. తిరుమల్ సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్కే. యూనస్ అహ్మద్ అలీ హాజరయ్యారు. వివిధ సంస్థలకు చెందిన 17 మంది ఏ డి సి సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.సమాజంలో మాదకద్రవ్యాల పెరుగుతున్న సమస్యను ఎదుర్కోవడం కోసం పోలీస్ అధికారులు, కమిటీ సభ్యులు అనేక అంశాలపై చర్చించారు. పోలీసు- ఏ డి సి సమన్వయం: ఒక ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌ను సృష్టించి, సమాచార మార్పిడి వేగవంతం చేయనున్నారు. అవగాహన కార్యక్రమాలు: విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాలు, సోషల్ మీడియా వేదికల ద్వారా గోడచిత్రాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు.నిఘా వ్యూహాలు: సాంకేతిక నిఘా పద్ధతులు, గస్తీ బృందాల పెంపు, కమ్యూనిటీ వాచ్ ప్రోగ్రాములు చేపట్టాలని నిర్ణయించారు .విద్యాసంస్థల పరిశీలన: బ్లూ కోల్ట్ బృందాలు పాఠశాలలు, కళాశాలలకు నియమితంగా సందర్శనలు చేస్తాయి.మాదకద్రవ్యాల అవగాహన: ప్రస్తుత మాదకద్రవ్య రకాలపై, వాటి మూలాలపై సభ్యులకు సమీక్ష ఇచ్చారు.ఎన్ డి పి ఎస్ చట్ట వివరాలు: విద్యార్థులకు, సమాజానికి చట్టంలోని విభాగాలు, శిక్షల గురించి వివరించారు.గూఢచర్యంపై దృష్టి: సమయానికి సమాచారం అందించడంలో మెరుగుదల అవసరమని వెల్లడించారు.నమ్మకాన్ని నిర్మించటం: అనుమానాస్పద చర్యలపై నివేదిక ఇవ్వాలని ప్రోత్సహించే విధానాలపై చర్చించారు. విద్యా కార్యక్రమాలు: పాఠశాలలు, కళాశాలలు, సమాజంతో కలిసి సంయుక్త విద్యా కార్యక్రమాలు చేపట్టాలన్న సిఫారసులు వచ్చాయి.అంతర శాఖల సమన్వయం: ఆరోగ్య, విద్య, సామాజిక సంక్షేమ శాఖల సమన్వయంతో సమగ్ర చర్యలు చేపట్టాలని ప్రతిపాదించారు. సామాజిక-ఆర్థిక అంశాలు:మాదకద్రవ్య వాడకానికి దారితీసే కారణాలను చర్చించి, విద్య, ఉపాధి, మద్దతు వ్యవస్థల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ సమావేశం ద్వారా మాదకద్రవ్యాల సమస్యను నిర్మూలించేందుకు పోలీస్ విభాగం, ఏ డి సి లు కలిసి మరింత సమర్థంగా పనిచేసేందుకు సంకల్పించారు.

# ప్రజా సమస్యల పరిష్కారంకై జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా ధర్నాను జయప్రదం చేయండి

### -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు




యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.22)

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకై ఈనెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు.మంగళవారం రోజున స్థానిక సుందరయ్య భవన్,భువనగిరిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహా అధ్యక్షతన సిపిఎం భువనగిరి మండల కమిటీ సభ్యుల,శాఖ కార్యదర్శుల సంయుక్త సమావేశం జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ బస్వాపురం రిజర్వాయర్ పూర్తికి 500 కోట్ల రూపాయల కేటాయించి పూర్తిచేయాలని,పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా కల్పించి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.మూసి జల కాలుష్యం నుండి శాశ్విత విముక్తి కోసం జిల్లాలోని అన్ని చెరువులు,కుంటలు,కాలువల్లోకి బస్వాపురం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు అందించే ప్రణాళిక రూపొందించాలని,బసవపురం ప్రాజెక్టు పరిధిలోని చెరువులన్నింటినీ నింపడానికి వడపర్తి కత్వలోకి ప్రాజెక్టు నీళ్ళు తీసుకురావాలని అన్నారు.ఇంకా జిల్లాలో పెండింగ్ లో ఉన్న వివిధ గ్రామాలకు సంబంధించిన లింకు రోడ్లను వేయాలని,జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.విద్య,వైద్యం కూడా ప్రభుత్వ రంగంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని,వ్యవసాయ కూలీల,రైతుల, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇంకా ఇండ్లు,స్థలాలు,రేషన్ కార్డులు,పెన్షన్లు అర్హత ఉండి లేని వారందరికీ ఇవ్వాలని కోరుతూ నిర్వహిస్తున్న మహాధర్న సందర్భంగా భువనగిరి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని,ఈ పాదయాత్రలో మహాధర్నాలో వేలాదిగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోకు,మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్,కొండపురం యాదగిరి,శాఖ కార్యదర్శులు మచ్చ భాస్కర్, కొల్లూరి సిద్దిరాజు,దానయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్ ఫలితాలలో సిఓఇ అలుగునూర్ విద్యార్థుల ప్రభంజనం

కరీంనగర్(జనసముద్రం న్యూస్):

ఇంటర్మీడియట్ బోర్డు తేదీ:22.04.2025 నాడు ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం ఫలితాలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రం అలుగునూర్, కరీంనగర్ విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 98శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా వారిలో బైపీసీ 991 మార్కులు ఇద్దరు సాధించారు. టి.రాజ్యలక్ష్మి, డి.సంధ్య, మరియు ఎంపీసీలో ఏ.శరణ్య 991 మార్కులు సాధించారు.ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 99శాతం ఉత్తీర్ణతతో ఎంపీసీలో 467 మార్కులు 5 విద్యార్థులు సాధించారు. బి. అక్షిత, బి.నితీష, కె.సౌమ్య, ఎం.భవిత, ఎస్.నందిని. అలాగే 466 ఆర్.శివాని సాధించారు. మరియు బీపీసీలో 436 మార్కులు ఇద్దరు విద్యార్థులు సాధించారు. జె.ప్రసన్న, ఆర్.శ్రీనిజ అలాగే 434 మార్కులను జి.శ్రీనివాస్, ఎం.ప్రేమ్ కుమార్ సాధించారు. ఈ సందర్భముగా ప్రధానాచార్యులు కె.శ్రీనివాస్ రెడ్డి మరియు అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.




## బిఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్,మెగా సిమ్ కార్డు స్పెషల్ ఆఫర్

### -ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఎస్ఎన్ఎల్ ఏజీఎం గురువయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.22)

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద మంగళవారం రోజున బిఎస్ఎన్ఎల్ మెగా సిమ్ కార్డు స్పెషల్ ఆఫర్ లో ఏప్రిల్ కస్టమర్ సర్వీస్ సిమ్ మేళా కార్యక్రమం నిర్వహించారు.ఈ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బిఎస్ఎన్ఎల్ ఏజీఎం జీ.గురువయ్య హాజరై మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ సిమ్ కార్డు ఉచితంగా అందజేయడం జరుగుతుందని,ఇతర నెట్వర్క్ లతో పోల్చుకుంటే బిఎస్ఎన్ఎల్ బెస్ట్ సర్వీస్ అని,249 తో రీఛార్జ్ చేసుకుంటే 45 రోజులు 2జీ బి డాటా, అన్లిమిటెడ్ కాల్స్ అందజేస్తున్నట్లు తెలిపారు.ఇట్టి అవకాశాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎం జి మధుకర్,ఎస్ డి ఇ నవీన్ రాజా,జె టి ఓ కే.సతీష్ కుమార్,జే టి ఓ గోపాలకృష్ణ,జె ఈ గోపాల్,టిటి కిష్టయ్య,టిటి భాస్కర్,టిటి రమణమ్మ,ఏటిటి నరసింహ,ఏటిటి రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గాలి దుమారానికి కొట్టుకపోయిన ఇంటి పై రేకులు

జన సముద్రం న్యూస్ కోహెడ ఏప్రిల్ 22:( కోహెడ ప్రసాద రావు)



గాలి దూమరంతో అకాల వర్షంతో ఒకరి ఇంటి పైకప్పు రేకులు కొట్టుకపోయి నష్టం కలిగించిన ఉదంతం ఇది. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వేంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ మాధర్ ఇంటి పైకప్పు కొట్టుకపోయాయి. గోడలు కూలిపోయి తీవ్ర నష్టం కలిగింది. సోమవారం ఈదురు గాలులతో పై కప్పు రేకులు కొట్టుకపోయి నష్టం కలిగించడంతో కుటుంబాన్ని రెవెన్యూ అధికారులు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ స్థానిక తాజమాజి ఎంపీటీసీ ఖమ్మం స్వరూప వెంకటేశంవిజ్ఞప్తి చేసారు. వేంకటేశ్వరపల్లిలో సోమవారం సాయంత్రం పెద్ద ఎత్తున గాలి దూమరం అకాల వర్షం కురిసి బండ కొట్టుకొని జీవించే కాశీతుర్క నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ మాధర్ ఇంటికప్పు గోడ కూలి సుమారు 50.వేల ఆస్తినష్టం వాటిల్లిందని ఆ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని అలాగే అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ తాజమాజి ఎంపీటీసీ ఖమ్మం స్వరూప వెంకటేశం కోరారు.



## ఆలేరులో జరుగు పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

### -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గాడి శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.22)జనసముద్రం న్యూస్ బీబీనగర్:-పాల రైతులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని,ప్రభుత్వం ప్రకటించిన ఐదు రూపాయల ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి నేటి వరకు రైతుల ఖాతాలో జమ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గాడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం రోజున బీబీనగర్ మండలం జమీలాపేట గ్రామంలోని మురళీకృష్ణ పాలకేంద్రం వద్ద రైతులతో కలిసి సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజులకు ఒకసారి పాల బిల్లులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ మదర్ డైరీకి సంబంధించి ఐదు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.తక్షణమే వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు.ఒక బిల్లు పెండింగ్ లో ఉన్న దాన్ని విజయ డైరీ సంస్థ వెంటనే చెల్లించాలని అన్నారు.నష్టాల పేరుతో మదర్ డైరీ సంస్థ యొక్క ఆస్తులను విక్రయించొద్దని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు గ్రాంట్స్ రూపేనా ఇచ్చి మదర్ డైరీ ని ఆదుకోవాలని కోరారు.సబ్సిడీపై దాణను ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు.పాడి గేదెలకు,పాడి రైతులకు బీమా సౌకర్యం కల్పించి ప్రభుత్వమే ఆ బీమా మొత్తాన్ని చెల్లించాలని అన్నారు.పై సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న ఆలేరులో జరిగే రాష్ట్ర సదస్సులో పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి రేసు రామచంద్రారెడ్డి,వరిగంటి నరేందర్, పోనాగంటి కృష్ణ,పి. మురళి, పి. వంశీ,రాములు, వి.మహేందర్, డి.పవన్ కళ్యాణ్, చినాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సుశ్రిత గ్రామీణ వైద్యుల సంఘం ఎనిమిదవ వార్షికోత్సవ మహాసభ.

### గ్రామీణ వైద్యుల సమస్యలపై పరిష్కరించుకుందాం



జనసముద్రం న్యూస్ ,ఏప్రిల్22, యాదాద్రి భువనగిరి: సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఎనిమిదవ వార్షికోత్సవ మహాసభలో యాదాద్రి జిల్లా కేంద్రంలో భువనగిరి పట్టణంలోని గార్డెన్ లో జరిగే సమావేశం నిర్వహించారు. గ్రామీణ వైద్యుల సమస్యలపై సమావేశంలో పాల్గొన్నముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని వ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తూ గ్రామీణ వైద్యుల ఆర్.ఎం.పి పిఎంపి డాక్టర్లు ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా నిత్యం గ్రామీణ ప్రాంతాలలో అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్యశాల సౌకర్యాలు అందించి లక్ష్యంగా వైద్యులు సేవలందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హాస్పటల్ స్పార్క్ హాస్పిటల్ ఒమేగా హాస్పిటల్ ఆక్సిజన్ హాస్పిటల్, ఆర్బిఐ మల్టీ హాస్పిటల్, స్పర్క హాస్పిటల్, ఇవ్వ మల్టీ హాస్పిటల్, ధరణి హాస్పిటల్ సమావేశానికి పాల్గొన్న వైద్యులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జెన్ కృష్ణయ్య, సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ఆర్.ఎం.పి రైతులను రక్షించడానికి సంఘము ఎంతో తోడుపడ్డాయి. గ్రామీణ వైద్యులు ఆర్ఎంపి దాడుల జరుగుతున్నాయని తెలిపారు.నేతి రాజేశ్వర రావు ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు హనుమంతరావు శ్రీనివాస్ రాజు, కందిపప్పు గౌడ్ లచ్చయ్య గౌడ్, అంబానీ చేన్నకృష్ణయ్యా ఎగ్జిక్యూటివ్ నెంబర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సన్నాహ సమావేశం.

### చలో 27 వరంగల్ రజోత్సవ సభ జయప్రదం చేయండి.




జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 22 యాదాద్రి భువనగిరి జిల్లా :బిబి బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో భువనగిరి మండలశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన జరగబోయే ఛలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చెయ్యడానికి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశంలో పాల్గొన్న భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భువనగిరి నియోజకవర్గం నుండి దాదాపు పది నుండి 12,000 మంది సభకు తీసుకెళ్లాలని దానికి సంబంధించిన ఏర్పాట్ల కోసమే ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు వచ్చే ప్రజలు ప్రతి బస్సులో ఎంతమంది ఉన్నారు వారి పేర్లతో నోట్ చేసుకొని సభ ప్రాంగణానికి ముందుగా చేరుకోవడానికి ప్రయత్నించాలని, సభకు వెళ్లే రోజు ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించి సభకు బయలుదేరాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీ 420 హామీల్లో ఏ ఒక్కటి కూడా పూర్తి చేయలేదని కెసిఆర్ ఉన్నప్పుడే రాష్ట్ర ప్రజలు, రైతులు సంతోషంగా ఉన్నారని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కి సంవత్సర కాలంలోనే వ్యతిరేకత వచ్చింది. ప్రజలంతా మళ్ళీ సీఎం గా కేసీఆర్ ని చూడాలనుకుంటు న్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కెసిఆర్ సీఎం అవుతారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ జెడ్పిటిసి సుబ్బారి బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీలు అతికం లక్ష్మీనారాయణ గౌడ్, కేశవపట్నం రమేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, బల్మూరి మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు జడల యశిల్ గౌడ్, ర్యాకల శ్రీనివాస్, బత్కా అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పంతుల నాయక్, మాజీ జెడ్పిటిసి సందేల సుధాకర్, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు,సిల్వేరు యేసు కంకల కిష్టయ్య జమ్ముల రమేష్ గౌరారం నరేష్ ఎనబోయిన సత్యనారాయణ నర్రా చంద్రశేఖర్ మాజీ సర్పంచ్లు కటిక జంగయ్య, చిన్నం మల్లికార్జున్, బొమ్మరపు సురేష్, పడాల వెంకటేష్, కడమంచి ప్రభాకర్, కస్తూరి శ్రీశైలం, ఈర్ల కృష్ణ, మద్ది బుచ్చిరెడ్డి, పురుషోతు రెడ్డి నాయక్, మంజు నాయక్, మాజీ ఎంపీటీసీలు సామల వెంకటేష్, రాసాల మల్లేష్ యాదవ్, బుక్క కొండల్ రెడ్డి, ఉడుత ఆంజనేయులు యాదవ్, అనుమగంటి వెంకటేష్, నోముల మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు మూలే నాగేంద్ర బాబు, బిఆర్ఎస్ మండల యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ సిలువేరు మధు మరియు బిఆర్అస్ పార్టీ నాయకులు రాసాల శేఖర్, కొండూరు సత్యనారాయణ గౌడ్ శెట్టి శ్రీకాంత్, బొట్టు మల్లేశం, పైళ్ల దేవేందర్ రెడ్డి, ఉడుత రామచందర్, నరసింహ,పాశం మహేష్, నరసింహ గౌడ్ పల్లెర్ల జహంగీర్ మరియు రేపాక యాదగిరి, పల మహేష్ గౌడ్, నల్లమాస అశోక్, నర్ర చంద్రశేఖర్ మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కార్మికుల చట్టాల రక్షణకై మే 20న దేశవ్యాప్త సమ్మె

### -దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు




యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.22) జనసముద్రం న్యూస్ భువనగిరి:-కార్మికుల చట్టాల పరిరక్షణకై మే 20న జరుగు దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొనాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.మంగళవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ ముఖ్య కార్యకర్త సమావేశం బోడ చంద్రయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులపై దాడి చేస్తున్నదని దేశంలో ఉన్న సంపద ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ఒకగా ప్రవేటు వ్యక్తులకు కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పడానికి చూస్తున్నదని,కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను లేకుండా చూస్తూ యాజమాన్లకు కార్మిక వర్గాన్ని బానిసలుగా చేస్తున్నదని,అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మిక వర్గానికి కనీస వేతనాలు కార్మిక కార్మిక చట్టాలు కనీస సౌకర్యాలు ఉపాధి గ్యారెంటీ మహిళలకు రక్షణ ఇలాంటి కల్పించకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని యాజమాన్యాలు కార్మిక వర్గం తమ హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన గాని నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేవని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జరుగుతున్న జరుగుతున్న మే 20న జరిగే దేశవ్యాపిత సమ్మెలో కార్మికులు కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,నాయకులు లక్ష్మయ్య,రాములు,రవి,లక్ష్మీ,నరసమ్మ,కవిత,బుచ్చమ్మ,అనిత పాల్గొన్నారు.



### భూభారతి చట్టంతో న్యాయం, వ్యక్తికి ఆధార్, భూమికి భూధార్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్:

జనసముద్రం న్యూస్, భీమారం ఏప్రిల్ 22: తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం కొత్తగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతుల భూముల సమస్యలు తీరుతాయని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు, మంగళవారం రోజున భీమారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణి చట్టంలో రైతులకు ఆన్లైన్ లో నే సమస్యలు పరిష్కరించబడేవని ప్రస్తుతం భూభారతి చట్టం ద్వారా తహసిల్దార్, నుండి ఆర్ డి ఓ స్థాయి వరకు రైతుల సమస్యలు పరిష్కరించుకోవచ్చునని అన్నారు, తెలంగాణ ప్రభుత్వం కొత్త చట్టం తీసుకొచ్చి చట్టంలో ఎన్నో మార్పులు, చేర్పులు చేసిందని పేర్కొన్నారు, రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా భూభారతి చట్టంలో కల్పించిందని, భూ సమస్యల కోసం కోర్టుల చుట్టూ తిరుగుకుండా సాధ్యమైనంత వరకు రెవెన్యూ శాఖతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక తహసిల్దార్ కార్యాలయంలోనే దరఖాస్తు చేసుకోవాలన్నారు , ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) మోతిలాల్, మంచిర్యాల ఆర్డిఓ గూడూరి శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి కల్పన, స్థానిక తహసిల్దార్ ఎం సదానందం, ఎంపీడీవో మధుసూదన్, వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్, అరుణ్ కుమార్ పాల్గొన్నారు




### ఇంటర్ ఫలితాల్లో హుజురాబాద్ కాకతీయ కాలేజి ప్రభంజనం

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ పల్లె సతీష్ గౌడ్ ఏప్రిల్22 ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బైపిసి ప్రథమ సంవత్సరంలో 440 మార్కులకు గాను, 438, మార్కులతో నాగవిశిష్ట రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఏ.వైష్ణవి 437, ఆర్. శేష 436, రుబియాఫాతిమా 434, హఫ్రాసదాస్ 433, ఎం. నిత్యశ్రీ 432. మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు సహస్ర 467.వి. సంజన 467, కె .నీతు 466, పి. హారిక 465, . 463, ఎన్. చరితార్థి 463, ఏ. తీనుశ్రీ 462, పి. యశశ్రీ 461 మార్కులు. సి ఈ సి దిభాగంలో (ప్రథను సంవత్సరంలో 500 మార్కులకు గాను ఎన్. గోమతి 493, మార్కులలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 989 మార్కులతో నాగలక్ష్మి ప్రసన్న డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. బి. ప్రణిత 985, వి. సన 983, ఎం. శ్రీవర్ధన్ 982 మార్కులు సాధించారు.బైపిసి విభాగంలో1000 బి. వైష్ణవి . 988, జె.హర్షిణి 984 మార్కులలో డివిజన్ స్థాయిలో మార్కులు సాధించారు, వీరిని కళాశాల పిన్సిపాల్ ఎం. వేణుమాధవ్, డైరెక్టర్లు సి హెచ్. రాజేశ్వర్ రెడ్డి, కె. తిరుపతి రెడ్డి, కె.పవీణ్ రెడ్డి జె.ప్రకాశ్ రెడ్డి తో పాటు అధ్యాపక బృందం అభినందించారు.

# శ్రీ వాగ్దేవి జూనియర్ మరియు ఒకేషనల్ కళాశాలల విజయభేరి

**- ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్**



జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 22 యాదాద్రి భువనగిరి:

ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో స్టేట్ ర్యాంకులు సాధించడం శ్రీ వాగ్దేవి జూనియర్ మరియు ఒకేషనల్ జూనియర్ కళాశాల ఘనతగా అని చైర్మన్ గారి పల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. అదేవిధంగా అన్ని గ్రూపులలో ప్రథమ స్థానంలో నిలవడం ఎంపీసీ ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 452/470 సీఈసీ విభాగంలో 460/500 ద్వితీయ సంవత్సరం విభాగంలో సిఇసి విభాగంలో లింగారి దీపికకు 911/1000, ఎర్రోళ్ల శ్రావణి 887/100 అదేవిధంగా ఒకేషనల్ కోర్సులలో ఈ సంవత్సరం ప్రారంభించగా ఫిజియోథెరపీ,అగ్రికల్చర్,కంప్యూటర్ సైన్స్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్, ఎలక్ట్రికల్ టెక్నాలజీ మరియు అకౌంట్స్ అండ్ టాక్సేషన్ కోర్సులను ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభిస్తున్నామని కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. దీనికి సహకరించిన విద్యార్థులు తల్లిదండ్రులకు అధ్యాపకు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించి నందుకు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా కొత్తగా ప్రారంభించిన ఒకేషనల్ కోర్సులలో మంచి మార్కులు సాధించడం ఎంతో అభినందనీయం అన్నారు. కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ప్రిన్సిపల్ కొలను శ్రావణ్ రెడ్డి శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ యాకూబ్ బాబా వైస్ ప్రిన్సిపాల్ మహేందర్ ,వీరయ్య, కృషి ఐటిఐ ప్రిన్సిపాల్ నామోజు రమేష్, అశోక్ , శ్యాం కుమార్ , శ్రీకాంత్ ,మోహిన్, మల్లేశం, రామకృష్ణ ,రామాంజనేయులు, హారిక, దీపిక పాల్గొన్నారు.



### ధర్మశాల కమిటీ చైర్మన్ గా మంచికంటి కృష్ణ మూర్తి నియామకం

జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 22 యాదాద్రి భువనగిరి:

భువనగిరి పట్టణం లోని ధర్మశాల కమిటీ ని భువనగిరి శాసనసభ్యులు నియామించారు. ఈ సందర్భంగా చైర్మన్ గా మంచికంటి కృష్ణ మూర్తి గారిని నియమించారు మరియు కమిటీ సభ్యులు గా బేలిదే ఆనంద్. జాలూరు కృష్ణ మూర్తి. కుకడపు సంతోష్ కుమార్. రంగా పద్మావతి లను నియమిస్తూ ఉత్తరుల జారీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తు ధర్మ శాల అభివృద్ధి కి కృషి చేయాలి అని తెలిపారు. మరియు కమిటీ సభ్యులు శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్, గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, బిసుకుంట్ల సత్యనారాయణ,మజార్, దాకూరి ప్రకాష్, బాల నరసింహ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### భువనగిరి కాలేజీ గ్రౌండ్స్ లో క్లాసిక్ హ్యాండ్లూంస్ % డ% హ్యాండీ క్రాఫ్ట్స్ ప్రారంబోత్సవంలో పాల్గోన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 22 యాదాద్రి భువనగిరి:బిబి

భువనగిరి పట్టణం లోని స్థానిక కాలేజీ గ్రౌండ్ లొ క్లాసిక్ హ్యాండ్లూంస్ %డ% హ్యాండీ క్రాఫ్ట్స్ ప్రారంబోత్సవంలో పాల్గోన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిగా పాల్గున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తు నాణ్యమైన వస్తువు ప్రజలు కు అందుబాటులో ఉండే విదంగా చూడాలి అని తెలిపారు మరియు యువత వ్యాపార రంగాం లొ ముందుకు రావాలి అని తెలిపారు ఈ కార్యక్రమం లొ పోత్నాక్ ప్రమోద్ కుమార్. అవైస్ చిస్తీ ,అబ్దుల్ రహేమాన్. పోతంశెట్టి వెంకటేశ్వర్లు పిట్టల బాలరాజ్ మంచిగట్టు కృష్ణమూర్తి బిస్కుంట సత్యనారాయణ మంగ ప్రవీణ్, మొహమ్మద్ షా అలాం. వాసీమ్.ఒమార్. అత ఉల్లా. ఈరాపాక నర్సింహా. దాకూరి ప్రకాష్, తదితరులు పాల్గున్నారు



### తొర్రూర్ లో ఘనంగా హనుమాన్ భక్తులకు భిక్ష

తొర్రూర్ డివిజన్ జనసముద్రం న్యూస్ ఏప్రిల్ – 22

తొర్రూరు మండలంలో వాటి మీద శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ మాల వేసినటువంటి 60 మంది హనుమాన్ స్వాములు భిక్ష భక్తులకు మధ్యాహ్న భిక్ష మరియు సాయంత్రం పండ్లు పాలు అల్పాహారంలకు మరియు వచ్చినటువంటి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించిన బ్రహ్మశ్రీ ఇటుకేల రాజేంద్రప్రసాదాచార్యులు ధర్మపత్ని సునీత మరియు ఇటికేల రాధాకృష్ణమాచార్యులు ధర్మపత్ని మమత ఓంకార్ జ్యువెలర్స్, మరియు ఇటికేల విశ్వప్రకాశాచార్యులు ధర్మపత్ని విజయలక్ష్మి లలితాంబిక జ్యోతిష్యాలయం మరియు కుటుంబ సభ్యులకు హనుమంతుని ఆశీస్సులు ఉండాలని హనుమాన్ స్వాములు ఆశీర్వ చనలు ఇచ్చారుఈ అన్నదాన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించినారు .ఈ అన్నదాన కార్యక్రమంలో మిత్రులు మరియు బంధువులు కేశెట్టి చిన్న శ్రీనివాస్ ,బొమ్మకంటి సంజయ్, రాగి ఈశ్వర ప్రసాద్ శర్మ ,సుద్దాల శరత్ శర్మ ,దాశరోజు రిషికేశ శర్మ ,భూసాని ఉపేందర్ ,సర్వే నాగరాజు ,బొమ్మకంటి సందీప్ ,రాజు , హనుమాన్ స్వాములు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి లో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 22

మహాబూబబాద్ జిల్లా లో ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి లో ఘనంగా పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని కూడా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ భద్రు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తోటి చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తద్వారా పాఠశాలకు, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

ప్రభుత్వపాఠశాలలోనాణ్యమైనవిద్య అందించడంతోపాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం లాంటి అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు.

ఈ సమావేశానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులను గ్రామస్తులను అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి వారి సమక్షంలో పాఠశాలలో ప్రతి తరగతిలో ఫస్ట్, సెకండ్ ర్యాంకులు సాధించిన వారికి మెడల్స్ అందజేశారు. బ్రాహ్మణపల్లి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి పాఠశాల అభివృద్ధికి బ్రాహ్మణపల్లి ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ సోల్జర్స్(బి ఈ డి ఎస్ ) పేరుతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక, మాడిశెట్టి సూర్యప్రకాష్, గొట్టిముక్కల పవన్ రాజ్, బొమ్మెర కృష్ణమూర్తి, రాచకొండ ఉపేందర్, కుప్పం సూర్య తేజ, బానోత్ శంకర్, గిద్దె శృతి, పంచాయతీ సెక్రెటరీ కుమార్, గ్రామస్తులు అక్బర్, అఫ్రోజ్, జనార్ధన్, మహేష్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన గురుకుల విద్యార్థిని



మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 22

మహాబుబాబాద్ పట్టణ పరిధిలో కష్టపడితే ఏదైనా సాధ్యమే అని నిరూపించిన గ్రీష్మ శ్రీ విడుదలైన ఇంటర్ ఫలితాల్లో బైపిసి లో 435 /440 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకొచ్చింది మానుకోట పట్టణానికి చెందిన తండా సురేష్ బి జ్యోత్స్న దంపతుల కూతురు గ్రీష్మ శ్రీ వరంగల్ ఉర్సు గుట్ట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నదిఈరోజు విడుదలైన ఇంటర్ ఫలితాల్లో బైపీసీలో 440కి గాను 435 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకొచ్చింది ఈ సందర్భంగా గ్రీష్మ శ్రీ మాట్లాడుతూ గురుకులాల్లో కూడా నాణ్యమైన విద్యను అందిస్తున్నారని దానికి ఉదాహరణ నాకు వచ్చిన మార్కులేనని కష్టపడి చదువుతే అన్ని సాధ్యమేనని అన్నారు భవిష్యత్తులో డాక్టర్ కావాలని కోరిక ఉందని అన్నారు ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు ఇంతటి ఘనవిజయాన్ని సాధించడానికి కృషి చేసిన గురుకుల అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు

## సత్తాచాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు




జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి పల్లె సతీష్ గౌడ్ ఏప్రిల్ 22

మంగళవారం రోజు ప్రకటించిన ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరపు ఫలితాలు స్థానిక హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం చాటారు. కళాశాల ఏర్పడిన నుండి ఇప్పటివరకు ఎంపీసీ బైపిసి సీఈసీ, హెచ్ ఇ సి లలో ఊహించనీ ఫలితాలను సాధించడం జరిగింది. ఇందులో భాగంగా మొదటి సంవత్సరం లో ఎంపీసీ నుండి రాష్ట్రస్థాయి మార్కులను ,

కే అభిరామ్ 463/470, బి.శ్రావణి 446/470 , పి .అభిరామ్443/470, ఆర్.వర్షిత 416/470 లు సాధించడం జరిగింది. బైపిసి లో జే మాధవి 379/440 లు అత్యున్నత మార్కులు సాధించడం జరిగింది. సిఇసి లో పి అర్చన 386/500 అదేవిధంగా హెచ్ ఈ సి లో టి.. అఖిల 400/500లు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి కళాశాల పేరుని రాష్ట్ర స్థాయి లో నిలబెట్టడం జరిగింది. ద్వితీయ సంవత్సరం లో ఎంపీసీ నుండి కె సిరి చందన 879/1000, బైపిసి నుండి జార మరియం 873/1000 మరియు హెచ్ ఈ సి నుండి ఎం రామ్ చరణ్ 928/1000 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి ఆంజనేయ రావు గారు మాట్లాడుతూ అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ కళాశాల పేరును రాష్ట్రస్థాయిలో నిలబెట్టినందుకు మరియు అత్యున్నత ఫలితాలు అందించినందుకు విద్యార్థినీ విద్యార్థులు అందరికి అభినందనలు తెలిపారు. కళాశాల మొదటి సంవత్సరం 40% మరియు ద్వితీయ సంవత్సరం 42% ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అదేవిధంగా కళాశాల అధ్యాపకులు మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు అందరిని అభినందించడం జరిగింది.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం
ఏప్రిల్ 22 మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ తండా లో గ్రామ పెద్దల సమక్షంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమం లొ కిషన్ నాయక్,శంకర్ నాయక్, మొత్యా నాయక్, సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు శివ, కేంద్రం నిర్వహకులు ఫకిర నాయక్,స్వామి నాయక్,పెంట్య నాయక్,సూర్య ప్రకాష్, భాస్కర్, రవి, సుభాష్,దాసు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ అందించే మెరిట్ స్కాలర్ షిప్ పదివేల నుండి పదహారు వేలకు పెంపు

జనసముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 22:

ఎంసెట్, నీట్, జేఈఈ మెయిన్స్, ఎయిమ్స్ పోటీ పరీక్షలలో ర్యాంకులు సాధిస్తున్న సింగరేణి కార్మికులు, అధికారుల పిల్లలకు ఇప్పటివరకు సింగరేణి యాజమాన్యం ఇస్తున్న మెరిట్ స్కాలర్ షిప్ 10,000 నుండి 16 వేలకు పెంచినట్టు సింగరేణి యాజమాన్యం పత్రిక ప్రకటనలో తెలియజేసింది, పోటీ పరీక్షలలో 2000 లోపు నుండి 8000 లోపు వరకు పెంచినట్లు, కార్మికుల పిల్లలను ఉన్నత చదువుల పట్ల ఆసక్తి పెంచడానికి, ప్రోత్సహించడానికి 1998 సంవత్సరంలో సింగరేణి యాజమాన్యం మెరిట్ స్కాలర్ షిప్ పథకాన్ని ప్రవేశపెట్టిందని, గతంలో 2000 లోపు ర్యాంకు సాధించిన ఉద్యోగుల పిల్లలకు మాత్రమే అందజేశారని, సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల నుండి అర్హులైన వ్యక్తుల నుండి దరఖాస్తులు స్వీకరించి, సదరు విద్యార్థి చదివే కోర్సు పూర్తయ్యేంత వరకు ఏడాదికి 6000 చొప్పున స్కాలర్షిప్ ను సింగరేణి సంస్థ అందిస్తూ వచ్చింది, స్కాలర్ షిప్ మొత్తాన్ని పెంచాలని కార్మికుల నుండి వచ్చిన విజ్ఞప్తి మేరకు 2010 సంవత్సరంలో దీనిని 10 వేల రూపాయలకు సింగరేణి యాజమాన్యం పెంచినట్టు, కాగా ఇటీవల కాలంలో గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో స్కాలర్ షిప్ గా చెల్లించే మొత్తాన్ని పదివేల నుండి 16 వేలకు పెంచాలని, విద్యార్థులకు అందించే స్కాలర్ షిప్ 2000 ర్యాంకు లోపు నుండి 8 000 ర్యాంకు లోపు పెంచాలని సింగరేణి యాజమాన్యానికి గుర్తింపు కార్మిక సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు, సింగరేణి సంస్థ సీఎం డి, ఎన్ బలరాం(ఐ ఆర్ ఎస్) సానుకూలంగా స్పందించి, సవరించిన స్కాలర్షిప్ కు సంబంధించిన ఉత్తర్వులను సింగరేణి డైరెక్టర్ (పా) జారీ చేశారు, ఈ ఉత్తర్వులు 2024-2025 సంవత్సరం లో ప్రవేశ పరీక్షలకు హాజరైన విద్యార్థిని, విద్యార్థులకు వర్తిస్తుందని, ఈ మేరకు సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాలనుండి అర్హులైన వారి నుండి జూన్ 15 లోపు దరఖాస్తులు పంపించాలని, ఎంసెట్ ప్రవేశ పరీక్షల్లో 8 వేల ర్యాంకు వరకు సాధించిన వారికి వారి యొక్క కోర్సు పూర్తయ్యేంత వరకు ఏడాదికి 16000 వేలచొప్పున స్కాలర్షిప్ ను సింగరేణి సంస్థ చెల్లిస్తుందని, అలాగే జేఈఈ మెయిన్స్, (ఎన్ఐటి) ఎయిమ్స్, బిట్ సాట్,(బిట్స్-పిలాని) లో ప్రవేశం పొందిన వారికి అత్యుత్తమ ర్యాంకు ఆధారంగా స్కాలర్షిప్ ను వర్తింపజేయనునామని , ఈ సదవకాశాన్ని ఉద్యోగుల పిల్లలు, కార్మికుల పిల్లలు, సద్వినియం చేసుకోవాలని కోరారు

## కామ్రేడ్ లెనిన్ ఆశయ బాటలో ముందుకు సాగుదాం

### బిళ్ళకంటి సూర్యం సిపిఐఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 22

మహాబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో కామ్రేడ్ లెనిన్ 155 వ జయంతి కార్యక్రమాన్ని సిపిఐఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో బయ్యారం పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి సీపీఐఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి బిల్లా కంటి సూర్యం మాట్లాడుతూ మార్క్ స్ట మహా ఉపాధ్యాయుడు రష్యా విప్లవ సాధకుడు కామ్రేడ్ లెనిన్ ఆశయా బాటలో కార్మిక వర్గం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు రష్యా దేశంలో జారు ప్రభుత్వాన్ని కూల్చి కార్మిక రాజ్యాన్ని సాధించిన మహెూన్నత వ్యక్తి కామ్రేడ్ లెనిన్ అని కొనియాడారు. లెనిన్ జీవితంలో పది సంవత్సరాల పాటు ప్రవాసములో ఉండి విప్లవం కోసం కృషి చేశాడని అన్నారు. నిరంతరం రష్యాలో విప్లవం విజయవంతం కోసం అహర్నిశలు శ్రమించాడని, లెనిన్ ఎన్నో గొప్ప రచనలు చేశాడని అన్నారు,

లెనిన్ 1916లో రచించిన సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ పుస్తకం ఎంతో విలువైందని

నేటి కాలంలో అనుసరించాల్సిన మార్గం భారతదేశ కార్మిక వర్గం తప్పనిసరిగా అనుసరించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు,

ఎన్నో వెనుకబడిన దేశాలు విప్లవం విజయవంతం కోసం కృషి చేశాయని అన్నారు భారతదేశంలో విప్లవం విజయవంతం కోసం సిపిఐఎంఎల్ మాస్ లైన్పార్టీ లెనిన్ బాటలోనే ముందుకు సాగుతుందని అన్నారు .

1969 లో కామ్రేడ్ లెనిన్ జయంతి రోజునే భారత దేశంలో వివిధ రివిజనిజం నయా రివిజనిస్టు పార్టీలకు వ్యతిరేకంగా సిపిఐ ఎంఎల్ పార్టీ ఆవిర్భవించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు ముందుగా చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల నాయకులు జక్కుల యాకయ్య పూజల లచ్చయ్య గుగ్రం పూర్ణ ,జల్లి వెంకన్న మేకపోతుల శ్రీను భక్తుల కృష్ణ ,ఎస్కే జానీ తాటి సురేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల చెంతకు ప్రభుత్వం.






- భూ భారతి తో సమస్యలకు పరిష్కారం...
- పైలట్ ప్రాజెక్ట్ గా మండలానికి ఒక గ్రామం ఎంపిక...
- భూమికి భద్రత కల్పించనున్న భూ భారతి

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 22
యాదాద్రి భువనగిరి జిల్లా:

ఎన్నో ఏళ్లుగా లక్షలల్లో పేరుకు పోయిన భూ సమస్యలకు పరిష్కారం లభించనున్నదని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి(ఆర్ ఓ ఆర్)చట్టం పై అవగాహన కొరకు సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి స్థానిక భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం లు పాల్గొన్నారు. ముఖ్య అతిధి గా రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణం,సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ సదస్సు లో పాల్గొన్నారు.

ముందుగా భూ భారతి (ఆర్ ఓ ఆర్ )చట్టం పై జిల్లా కలెక్టర్ హనుమంతరావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఏర్పాటు చేసి చట్టం లోని ప్రతి ఒక్క అంశాన్ని సమగ్రంగా వివరించారు.

రాష్ట్రమంత్రిపొంగులేటిశ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...

భూ భారతి చట్టాన్ని పటిష్టంగా అమలు పరిచేందుకు తెలంగాణరాష్ట్రంలోనిహైదరాబాద్ మినహాయించగా మిగిలిన 32 జిల్లాలలో 4జిల్లాలను పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసామని, ఆయా జిల్లాలలో జిల్లాకు ఒక మండలము ఎంపిక చేసి భూ భారతి (రికార్డ్స్ ఆఫ్ రైట్స్) చట్టం అమలు చేస్తున్నామన్నారు.

2025, మే 1వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా మిగతా 28 జిల్లాలోనూ జిల్లాకు ఒక మండలము ఎంపిక చేసి భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు పరుస్తామన్నారు.

గతంలో సాదా బైనామా ధరణిలో అవకాశం లేకపోవడంతోకోర్ట్ కూడా ఏమీ చేయలేకపోయిందని అన్నారు. ధరణి క్రింద స్వీకరించిన పరిష్కారం కాని 9.26 లక్షల దరఖాస్తులను భూభారతి లో పరిష్కరిస్తామన్నారు.

కబ్జా కు గురైన ప్రభుత్వ రెవెన్యూ, ఫారెస్ట్, భూదాన్,వక్ఫ్, దేవాదాయ భూములపై పోర్టల్ ద్వారా ఫిర్యాదులు అందించవచ్చునని, ఆక్రమించిన వారు ఎవరైనా విడిచిపెట్టే ప్రసక్తి లేదని, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు 10లక్షల వరకు వైద్య సదుపాయాలు, 200 వాట్స్ ఉచిత విద్యుత్, 500 రూలకే వంటగ్యాస్ సిలిండర్, ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం తో పాటు 6వేల కోట్లు వెచ్చించి ధనికులతో సమానంగా నిరుపేదలు కూడా సన్నబియ్యం తో కడుపునిండా భోజనం చేయాలని గొప్ప ఉద్దేశ్యం తో సన్నాలు పండించిన రైతులకు బోనస్ గా 500 రూ.లు బోనస్ ఇవ్వడం జరిగిందన్నారు. రైతును రాజు చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు.

శిథిలావస్థకు చేరుకున్న తహశీల్దార్ కార్యాలయాల నివేదిక ఇవ్వాలన్నారు. అలాగే ప్రజాప్రతినిధులు కోరిక మేరకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తానన్నారు.

జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ..

.ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని, నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు.

భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని, చట్టం అమలు పరిచేందుకు తహసీల్దార్ లు రెవెన్యూ సిబ్బందితో గ్రామాలకు వస్తారని, దరఖాస్తు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారని, లేని పక్షంలో ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవచ్చునని, అప్పటికీ పరిష్కారం కాకపోతే కలెక్టర్ ను కలవాల్సి ఉంటుందన్నారు. సమస్య జటిలంఅయితేఆపై ట్రిబ్యునల్ పరిష్కరిస్తుందన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా, సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ, కంప్యూటరీకరణ చేస్తామని,

భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్రపరుస్తామన్నారు. భూ సమస్యలు ఇకపై ఉండవన్నారు.

అనంతరంమంత్రికిశాలువాలను కప్పి చిత్రపటాలను అందించి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) వీరారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆవేజ్ చిస్తీ, పిసిసి ప్రధాన కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్ బర్రె జాంగిర్ తంగలపల్లి రవికుమార్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు విట్టల బాలరాజ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ భువనగిరి మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్, ఆర్డీఓ లు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న సీనియర్ సివిల్ జడ్జికి , ఉద్యోగులు ఘనంగా సన్మానించారు




మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 22

మహాబూబబాద్ జిల్లా,బదిలీపై వెళుతున్న సీనియర్ సివిల్ జడ్జికి తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్కె మోబిన్ అహ్మద్ న్యాయశాఖ ఉద్యోగుల ఘన సన్మానం మహబూబాబాద్ కోర్ట్ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సి .సురేష్ బదిలీపై హైదరాబాద్ వెళుతున్న సందర్భంగా న్యాయశాఖ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి ఎం. క్రాంతి కుమార్ సీనియర్ సూపరింటెండెంట్ కే. నరసింహమూర్తి, వి.శైలజ సంతోష్ , శాలువాతో సన్మానించినారు న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పోలేపల్లి శ్రీనివాస్, వివిధ కోర్టు సూపర్డెంట్లు డోలి అనిల్ కుమార్, వెంకన్న, పూస శ్రీనివాస్ అమరేందర్ మరియు న్యాయశాఖ ఉద్యోగులు సదానందం కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రకాంట్రిబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ . కె. మోబిన్ అహ్మద్, జ్ఞాపికను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉద్యోగులు బుచ్చల రవీందర్, సదానంద చారి ఎం.జితేందర్ రెడ్డి టి. కే స్వరూప రాణి సత్యనారాయణ వీరలక్ష్మి రమాదేవి రుచిత ,స్వాతి,నిరీక్షణ, ఝాన్సీ భవాని మహాలక్ష్మి కౌశిక్ అశోక్ శ్రీరామ్ భవాని తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన గిరిజన విద్యార్థిని



జనసముద్రం న్యూస్ భీమారం ఏప్రిల్ 22:

తెలంగాణ లో వెలువడిన ఇంటర్ ఫలితాలలో భీమారం మండలం (ధర్మారం) గ్రామానికి చెందిన కే , అశ్విత అనే విద్యార్థిని 1000 మార్కులకు గాను 975 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందింది, మారుమూల గ్రామమైన ధర్మారంలో గిరిజన కుటుంబంలో జన్మించిన కే అశ్విత , మంచిర్యాల ప్రభుత్వ మైనార్టీ కాలేజీలో చదివి ర్యాంక్ సాధించడం పట్ల తల్లిదండ్రులు కూడెంత శేఖర్-మౌనిక , గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు

9494184136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

# ప్రజా పాలన – ప్రగతి బాట భూభారతి చట్టం అవగాహన సదస్సు

## –ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ గౌతమ్ పాట్రూ ఐఏఎస్,అసిస్టెంట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఏప్రిల్.22) జనసముద్రం న్యూస్

షామీర్ పేట మండలం పరిధి తూంకుంట గ్రామంలో మొగుళ్ల వెంకటరెడ్డి గార్డెన్స్ లో మంగళవారం రోజున ప్రజా పాలన ప్రగతి బాట భూభారతి చట్టం అవగాహన సదస్సు తహశీల్దార్ యాదగిరి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రూ ఐఏఎస్,అసిస్టెంట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి హాజరయ్యారు.జిల్లాలోని నాలుగు మండలాల ప్రజలు రైతులు పాల్గొని భూభారతి చట్టం రైతుల చట్టం భూమి హక్కులు భద్రం,భూ సమస్యల పరిష్కారం రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు,ఈ కార్యక్రమంలో భూభారతి చట్టంలోని అనేక కీలకమైన అంశాలను బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదినం 14 ఏప్రిల్ నాడు గవర్నర్ ఆమోదం పొంది ప్రజలకు ఈ భూభారతి చట్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించినాడు.ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూభారతి హక్కుల రికార్డులో తప్పుల సవరణకు అవకాశం రిజిస్ట్రేషన్ మోటివేషన్ చేయడానికి ముందు భూముల సర్వే మ్యాప్ తయారీ పెండింగ్ సాదా





బైనామా దరఖాస్తుల పరిష్కారం వారసత్వంగా వచ్చిన భూములకు మోటివేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ,భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మోటేషన్ చేసి రికార్డులో నమోదు పాస్ పుస్తకములో భూమి పటం భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచల ఆపిల్ వ్యవస్థ భూధార్ కార్డుల జారీ ఇంటి సంస్థలకు ఆభాది వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు రైతులకు ఉచిత న్యాయ సహాయం గ్రామ రెవెన్యూ అధికారుల నిర్వహణ మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైనా ప్రభుత్వం భూదాన్ అసైన్డ్ ఎండోమెంట్ వాక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నరసింహులు యాదవ్,జిల్లాల గ్రంధాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్,టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,శామీర్పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మల్కాజ్గిరి జిల్లా రీజనల్ అథారిటీ ట్రాన్స్పోర్ట్ మెంబర్ మరియు తూముకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జయపాల్ రెడ్డి,తూముకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ యాదగిరి గౌడ్,సీతా రామచంద్రస్వామిదేవాలయంచైర్మన్లక్ష్మీనారాయణ, డైరెక్టర్ హరికృష్ణ ముదిరాజ్,వివిధ మండలాలకు చెందినరైతులు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరైనారు.

# అక్రమంగా గంజాయి సరఫరా చేస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసిన :–జన్నారం ఎస్ఐ రాజా వర్ధన్



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ఏప్రిల్ 22,

జన్నారం ఎస్ఐ సిబ్బంది తో కలిసి ఇంధనపల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహన తనికీలు చేయుచుండగా నలుగురు వ్యక్తులు రెండు మోటార్ సైకిళ్ళ పై వచ్చి అనుమానస్పదంగ ఉండి పారి పోవుటకి ప్రయత్నం చేయగా ఎస్ఐ తన సిబ్బంది తో చాక చక్యంగా పట్టుకుని విచారించగ రెండు మోటార్ సైకిళ్ళ పైన ఉన్న నలుగురీ జునోజు రాజేష్ గాంధీనగర్- పోనకల్ జన్నారం, సయ్యద్ సమీర్, గాంధీనగర్- పోనకల్ జన్నారం, ఆకుల బాలాజీ రేండ్లగూడ-మందపెల్లి జన్నారం, ఎనగందుల వినయ్ గాంధీనగర్ పోనకల్ జన్నారం అని తెలిపి గంత కాలంగా గంజాయి తాగుటకి అలవాటు పడి తక్కువ సమయంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో వినయ్ కి తెలిసిన కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి ప్రాంతానికి చెందిన అను వ్యక్తి దగ్గర 5000 రూపాయలకి కిలో పావు గంజాయి కొని జన్నారం మండలంలో చుట్టూ ప్రక్కల గ్రామమలలో అవసరం ఉన్న వారికి ఎక్కువ రేట్ కి అమ్ముటకి రవాణా చేయుచుండగా పట్టుకుని సి ఆర్ నెంబర్ 77/2025, యు సెక్షన్ 8 సి, ఆర్ డబ్ల్యూ 20 బి, టు బి 27 ఏ ఆఫ్ ఎన్ డి పి ఎస్ యాక్ట్ -1985 ప్రకారం జన్నారం పోలీస్ స్టేషన్ యందు ఎస్ఐ రాజ వర్ధన్ కేసు నమోదూ చేశారు.

నేరస్తుల దగ్గర నుండి స్వాధీనం చేసుకున్నవి, ఒక కిలో 20 గ్రాముల నిషేదిత గంజాయి దాని విలువ 50 వేలు రూపాయలు, ఏ1 దగ్గర హోండా షైన్ మోటార్ సైకిల్, ఏ3 దగ్గర హోండా ఆక్టివా స్కూటీ నలుగురు నిందితుల నాలుగు సెల్ ఫోన్ లు ఈ నిషేదిత గంజాయిని తరలిస్తున్న నెరస్తులను పట్టుకున్న ఎస్ ఐ రాజ వర్ధన్ ను హెచ్ స్పీ తుకారాంను, ఎండి గౌస్ ను సురేష్ ను , మల్లేష్ శ్రీను, సంతోష్, వెంకటేష్ లను మంచిర్యాల డిసిపి అభినందించారు.

# దుర్గమ్మ తల్లి దర్శించుకున్న... ఎమ్మెల్యే డా మురళీ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 22

మహబూబబాద్ జిల్లా కేసముద్రం మండలంలో దుర్గమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ నేడు కేసముద్రం మండలం కేంద్రంలో బెరువాడ గ్రామం,బ్రహ్మంగారి గుడి తండాలో దుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేకపూజలుచేసినమహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ మాట్లాడుతూ.. అమ్మ వారి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధికి మరియు



గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తాం అని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు..

ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా!! అల్లం రమ–నాగేశ్వర్ రావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, మాజీ టీపీసీసీ సభ్యులు దస్రు నాయక్, మాజీ అసెంబ్లీ ప్రెసిడెంట్ శ్రావణ్,మాజీ ఉప సర్పంచ్ బానోత్ చిన్న వెంకన్న,మాజీ వార్డు సభ్యులు బాలు నాయక్,తరాల సుధాకర్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్, లక్పతి, నరేష్ ప్రశాంత్,యాకూబ్, రమేష్,బదవత్ శంకర్,బదవత్ సుమన్, రామ కృష్ణ, బానోత్ నరేష్,వీరు, బోజియా, శంకర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

# సీపీఐ( ఐ ఎం ఎల్ ) పార్టీ ఆవిర్భావం ఈ దేశంలో చారిత్రక పరిణామం గుజ్జు దేవేందర్,

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 22

మహబూబాబాద్ జిల్లా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్యునిస్టు పార్టీ పేరుతోసరికొత్తపార్లమెంటరీ పంథాను అనుసరిస్తున్న సీపీఐ(ఎం) విధానాలను ఎండగడుతూ, ఈ దేశ విప్లవోద్యమానికి కొత్త దారులు చూపిన చారిత్రక నిర్ణయం సీపీఐ(ఎం-ఎల్) పార్టీ ఆవిర్భావం అని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ అన్నారు.

ప్రపంచ ప్రప్రథమ సోషలిస్టు రాజ్య నిర్మాత, మార్క్సిస్టు మహోపాధ్యాయుడు వ్లాదిమిర్ లెనిన్ 155వ జయంతి మరియు సీపీఐ(ఎం-ఎల్) పార్టీ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ సురమైన నరసయ్య జెండాను ఎగురవేశారు.

అనంతరం ఏర్పాటు చేసిన సభకు గ్రామ కార్యదర్శి జంగిలి సోమనర్సన్న అధ్యక్షత వహించగా కామ్రేడ్ గుజ్జు దేవేందర్ మాట్లాడుతూ పార్లమెంటరీ పంథా ద్వారా ఈ దేశంలో ప్రజలకు ఉపయోగపడే ఏ విధమైన చర్యలు తీసోక్లేమని, ఆ పంథాను అనుసరించడం అంటే, ఈ దేశంలోని బూర్జువా, పెట్టుబడిదారీ, పాలక వర్గ పార్టీలకు ఊడిగం చేయడం తప్ప, దోపిడీ, పీడన, అణచివేతలకు గురవుతున్న ప్రజలకు అన్యాయం చేయడమే అని, సీపీఎం పార్టీతో తెగదెంపులు చేసుకొని ఈ దేశంలో



ప్రత్యామ్నాయ రాజకీయాలను, ప్రత్యామ్నాయ వ్యవస్థను నిర్మాణం చేయాలని, దున్నే వానికే భూమి నినాదంతో నూతన ప్రజాస్వామిక విప్లవం సాధించాలని, అది దీర్ఘకాలిక సాయుధ ప్రజాయుద్ధ పంథా మార్గం ద్వారానే సాధ్యమవుతుందని, 1969 ఏప్రిల్ 22 నాడు సీపీఐ(ఎం-ఎల్) పార్టీగా అవతరించిందని, చారు మజుందార్, కానూసన్యాల్ నుండి నేటి వరకూ దున్నే వారికే భూమి నినాదంతో దేశంలో అనేక ప్రాంతాలలో ఎడతెరపి లేని భూపోరాటలు చేసి భూస్వాముల చెరలో ఉన్న లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి పెట్టిందని,

ఈ పోరాటంలో ఎంతో మంది తమ అమూల్యమైన ప్రాణాలను, జీవితాలను అర్పించారని, వారి ఆశయమైన నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం మార్క్సిజం,లెనినిజం, మావో ఆలోచన విధానంతో పోరాటాలు చేస్తున్న ఎం-ఎల్ గ్రూపులన్ని ఏకం కావాలని, ఈ దేశంలో విప్లవాన్ని నిర్మించడానికి విప్లవకారుల ఐక్యత తక్షణ అవసరమని అన్నారు. ప్రశ్నించే గొంతులను నిర్బంధంతో అణచివేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం, మేం హిందువుల కోసమే ఉన్నాం అని చెపుతూ ఈ దేశంలో 80 శాతం ఉన్న హిందువుల మీద ధరల భారం మోపుతూ ఆ హిందువులనే మోసం చేస్తోందని, కేంద్ర విచారణ సంస్థలను తమ చేతుల్లో పెట్టుకొని ప్రతిపక్ష నేతలను బెదిరిస్తూ వస్తున్న బీజేపీ, నేడు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించిన, ప్రశ్నించిన వారిని టార్గెట్ చేసి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుందని,ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుజడ్జీలను సైతం లొంగదీసుకుంటుందని, మరో వైపు ఆపరేషన్ కగార్ పేరిట అడవుల్లోని ఖనిజ సంపదను అదాని, అంబానీ లాంటి బడా కార్పొరేట్లకు అప్పజెప్పడానికి ఆదివాసీలను నక్సలైట్ల పేరుతో కాల్చి చంపుతుందని, ఈ మారణకాండను ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకించాలని కోరారు. రష్యా లాంటి అతిపెద్ద దేశంలో కార్మిక,కర్షకులను ఏకం చేసి విప్లవాన్ని సాధించిన లెనిన్ నడిపిన వర్గ పోరాటా స్ఫూర్తితో ఈ దేశంలో దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎస్కే బాబు పార్టీ డివిజన్ నాయకులు మాదారపు నాగరాజు సబ్ డివిజన్ నాయకులు లింగంపల్లి లింగన్న గ్రామ నాయకులు కల్ల వెంక రెడ్డి వెన్నం రామన్న నీలం భద్రయ్య తుపాకుల హుస్సేన్ ఆకుల సోమన్న గంధసిరి వెంకన్న కప్పల సాయిలు మాదారపు ఎల్లయ్య కట్ల ఎల్లయ్య గజ్జి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు

# రాగంపేటలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో పశువైద్యాధికారి సడిగే రామకృష్ణ ఆధ్వర్యంలో ఆవులు, గేదెలు, దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ కొరకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది పశు పోషకులకు పశువుల వ్యాధులపై పలు సూచనలు చేశారు. 108 పశువులకు ఈ శిబిరంలో టీకాలు వేసినట్లు డాక్టర్ రామకృష్ణ తెలియజేశారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది లక్ష్మీ, గోపాల మిత్ర శ్రీనివాస్, పశుమిత్ర స్వప్న, నవీన్ పశువులకు చికిత్స అందజేశారు. కార్యక్రమంలో చొప్పదండి ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రైతులు మామిడి కనకయ్య, గోపు జనార్దన్ రెడ్డి, బసరవేణి రాజయ్య, గంగయ్య తదితరులు పాల్గొని తమ పశువులకు టీకాలు వేయించారు.

# అదృశ్యమైన వ్యక్తి ని అప్పగించిన జమ్మికుంట పోలీసులు.

## ఫోన్ లొకేషన్ ఆధారంగా మిస్సింగ్ కేసు ను ఛేదించిన పోలీసులు.



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 22 ఏప్రిల్

తేదీ: 22- 4- 2025 రోజున పొన్నగంటి దివ్య భర్త: రవికుమార్ వయసు: 32 మున్నూరు కాపు గ్రామం: మోతుకుల గూడెం అను ఆమె జమ్మికుంట పి.ఎస్ కి వచ్చి తన భర్త అయిన పొనగంటి రవికుమార్ ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ అవడంతో మనస్థాపానికి గురై ఇంట్లో నుండి వెళ్లిపోయినాడు.

ఈ విషయం పై తేదీ:10-4-2025 న ఫిర్యాదు ఇవ్వగా జమ్మికుంట పోలీస్ స్టేషన్ నందు మిస్సింగ్ కేసు నమోదు చేయడమైనది. పొనగంటి రవికుమార్ ఇంట్లో నుండి వెళ్లిపోయి జమ్మికుంట నుండి హైదరాబాద్ కు వెళ్లి అక్కడ నుండి కడపకు వెళ్లి కడపలో ఉన్న కాశీనాయన ఆశ్రమంలో 11 రోజులు ఉండి తర్వాత తన భార్య పిల్లలు గుర్తుకు వచ్చి అక్కడ ఉన్న వారి ఫోన్ తో తన భార్యకి ఫోన్ చేయగా ఇట్టి విషయం ఫిర్యాది పొనగంటి దివ్య జమ్మికుంట టౌన్ సిఐ కి తెలుపగా స్పందించిన సిఐ వరంగంటి రవి ఆ ఫోన్ నెంబర్ యొక్క లొకేషన్ పెట్టి అడ్రస్ తీయగా నంద్యాల అని రాగా ఫిర్యాది మరియు తన కుటుంబ సభ్యులు కలిసి నంద్యాలకు వెళ్లి మిస్సింగ్ అయిన పొనగంటి రవి కుమార్ ను తీసుకొని వచ్చి పోలీస్ స్టేషన్ లో తన కుటుంబ సభ్యులకు అప్పగించినారని జమ్మికుంట సర్కిల్ ఇన్ స్పెక్టర్ వి.రవి తెలిపినారు.

# నీటి పైపుల లీకేజీల సమస్యను హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తుంగతుర్తి రవి

## –తక్షణమే చర్యలు చేపట్టి పైపుల మరమ్మత్తు పనులను ప్రారంభించిన అధికారులు




మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.22) జనసముద్రం న్యూస్

పీర్జాదిగూడలోని వివిధ కాలనీల్లో నీటి పైపుల లీకేజీల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిలో,ఈ సమస్యను తుంగతుర్తి రవి హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై స్పందించిన అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి పైపుల మరమ్మత్తు పనులను ప్రారంభించారు.ఈ పనుల పురోగతిని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పరిశీలించారు.ఆయన అధికారులు,పని చేసే సిబ్బందితో మాట్లాడి,పనుల నాణ్యతలను తెలుసుకున్నారు.

ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని,లేకేజీలు లేకుండా నీటి సరఫరా కొనసాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ సమస్య పై స్పందించి మరమ్మతులు చేపట్టిన హెచ్ఎమ్డబ్ల్యూఎస్ మేనేజర్ తిరుపతికి మరియు సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేసారు.రానున్న వర్షాకాలం మరియు ప్రస్తుత వేసవి కాలంలో ఎలాంటి అంతరాయం లేకుండా నీటి సరఫరా కొనసాగేందుకు ముందస్తు ప్రణాళిక రూపొందించాల్సిన అవసరముందని తెలిపారు.ప్రతి ఇంటికి అవసరమైన మేరకు నీరు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.తాను ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తాను.వారి సమస్యలు నా సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషి చేస్తాను అని తుంగతుర్తి రవి వెల్లడించారు.

# రోడ్డుకు అడ్డంగా ఉండి రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న స్తంభాలను తొలగించాలి



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఏప్రిల్.22) జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మున్సిపాలిటీలో కొండాపూర్ రైల్వే వంతెన నిర్మాణంలో రోడ్డుకు అడ్డంగా ఉండి రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న స్తంభాలను తొలగించాలని ఘట్కేసర్ మున్సిపాలిటీ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీలు బండారి శ్రీనివాస్ గౌడ్,ఏనుగు సుదర్శన్ రెడ్డితో కలిసి విద్యుత్ అధికారులు ఏడి మరియు ఏ ఈ ని కలిసి తక్షణమే అడ్డంగా ఉన్న స్తంభాలను తొలగించి వేరేచోట బిగించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐక్యకరాచరణ కమిటీ సభ్యులు బచ్చు నగేష్ గుప్తా,ఆలు కమలాకర్,ఎండి.సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట లో జోరుగా కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణా

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమాని పై కేసు నమోదు.



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 22 ఏప్రిల్

తేదీ: 22- 4- 2025 రోజున ఫిర్యాది తన సిబ్బందితో టౌన్ పెట్రోలింగ్ చేస్తూ ఉండగా కోరపల్లి రోడ్డు వద్ద ఉన్న అగ్రికల్చర్ మార్కెట్ వద్దకు చేరుకోగానే ప్రతివాదులు అయిన ముంజాల సాయికుమార్ తండ్రి: భద్రయ్య వయసు: 24 గ్రామం: విలాసాగర్ అను అతను తన ట్రాక్టర్ నెంబర్ అయినTS-02-EE-5689 అక్రమంగా ఇసుకను ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా రవాణా చేస్తూ ఉండగా పట్టుకొని ముంజల సాయికుమార్ పై కేసు నమోదు చేసిన చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ వరంగంటి రవి తెలిపారు.

# ప్రపంచ సోషలిస్ట్ రాజ్య నిర్మాత వీఐ లెనిన్



జన సముద్రం న్యూస్ (కరీంనగర్ ప్రతినిధి ఏప్రిల్ 22):

హుజురాబాద్ మండల కేంద్రంలో ప్రపంచ సోషలిస్ట్ రాజ్య నిర్మాత కామ్రేడ్ వీఐ లెనిన్ 155వ జయంతి వేడుకల్ని హుజురాబాద్ సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మర్రి వెంకట స్వామి హజరై వీఐ లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మర్రి వెంకట స్వామి మాట్లాడుతూ వీఐ లెనిన్ అక్టోబర్ విప్లవ మహా నాయకుడని కొనియాడారు. అదేవిధంగా వీఐ లెనిన్ ప్రపథమ సోషలిస్ట్ రాజ్యనిర్మాత పేదవర్గాల కోసం అనుక్షణం తపించిన యోధులని ప్రపంచ భావితరాలకు సోషలిజం వ్యవస్థపై నిరంతరం శ్రమించిన కృషివలుడని శ్రామిక వర్గ విప్లవం మొదలుకొని పెట్టుబడి దారి విధానాన్ని అంతమొందించేందుకు కార్మిక వర్గాలకు అనుగుణంగా రాజ్యం ఉండాలి పాటుపడిన ఒక బృహత్తరమైన శక్తి వీఐ లెనిన్ అని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు పంజాల శ్రీనివాస్ గొవిందుల రవి లంకదాసరి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు